# భారత్ శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 187 | హైదరాబాద్ | బుధవారం 14-01-2026 | పేజీలు : 12 | వెల : 1.00





నిరసనలు కొనసాగించండి...
ఇరాన్ లో ఆందోళనకారులకు ట్రంప్ పిలుపు






## మేడారం జాతరకు
# టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు


- మహిళలకు ఉచిత ప్రయాణం
- ఈసారి జాతరకు వివిధ ప్రాంతాల నుంచి 3,49 ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయం
- ఈ నెల 28 నుంచి 31 వరకు మేడారంలో జాతర
- జాతరకు అవసరమైతే మరిన్ని బస్సులు నడిపే విధంగా కార్యాచరణ


# తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు

## తుది ఓటర్ల జాబితా విడుదల చేసిన ఈసీ

- మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడి
- నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధిక ఓటర్లు
- కొత్తగూడెంలో అత్యల్పంగా 1,34,774 మంది ఓటర్లు

11లో




ఇరాన్ లో భగ్గుమన్న ప్రజాగ్రహం..

# నిరసనల్లో 2 వేల మంది మృతి

- ఇరాన్‌లో నిరసనల్లో వేల మంది మృతి
- రాయిటర్స్‌కు వెల్లడించిన ఇరాన్ ప్రభుత్వ అధికారి
- ఆర్థిక సంక్షోభంతో దేశవ్యాప్తంగా చెలరేగిన ఆందోళనలు
- అల్లర్ల వెనుక విదేశీ శక్తుల హస్తం ఉందని ప్రభుత్వ ఆరోపణ
- దేశవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవల నిలిపివేత

సంక్రాంతికి
## ఒక్కటైన నేతలు..

- రాజకీయ ప్రత్యర్థులు కలిసి సంక్రాంతి చేసుకుంటున్నట్టు ఏఐ వీడియో
- బాబు, జగన్, పవన్, రేవంత్, కేసీఆర్ కలిసి పండుగ చేసుకుంటున్నట్లు చిత్రీకరణ
- భోగి మంటలు, పొంగలి, గాలిపటాలతో నేతల సందడి
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఏఐ వీడియో




## చైనా, పాక్ మనకంటే
# ముందున్నాయి..

భారత్‌కు కూడా 'రాకెట్ ఫోర్స్' అవసరం
: ఆర్మీ చీఫ్ జనరల్ ద్వివేది

- భారత్‌కు ప్రత్యేక రాకెట్ ఫోర్స్ కమాండ్ అవసరమన్న ఆర్మీ చీఫ్
- చైనా, పాకిస్థాన్‌లు ఇప్పటికే ఇలాంటి దళాలను ఏర్పాటు చేశాయని వెల్లడి
- పినాకా, ప్రళయ్, బ్రహ్మోస్ వ్యవస్థలతో ఈ కమాండ్ ఏర్పాటుకు ప్రతిపాదన
- పినాకా శ్రేణిని 300




కిలోమీటర్లకు పైగా పెంచేందుకు ప్రయత్నాలు
- ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ కూడా ఇదే బాటలో యోచిస్తున్నట్టు వెల్లడి




## నారావారిపల్లెలో
# సంక్రాంతి సంబరాలు..

- సీఎం చంద్రబాబు, కుటుంబ సభ్యులతో కలిసి సంబరాల్లో లోకేశ్ సందడి
- ముగ్గుల పోటీలు, విద్యార్థుల క్రీడలను తిలకించిన నేతలు
- గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన చంద్రబాబు, భువనేశ్వరి

11లో

# సార్లంకపల్లె అగ్నిప్రమాదం

## బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా...
## తక్షణ సాయం, పక్కా ఇళ్లు




- కాకినాడ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం, 26 గుడిసెలు దగ్ధం
- నిరాశ్రయులైన 33 గిరిజన కుటుంబాలు
- బాధితులకు రూ. 25 వేల తక్షణ సాయం ప్రకటించిన సీఎం
- ప్రతి కుటుంబానికి పక్కా ఇళ్లు మంజూరు చేయాలని ఆదేశం
- గ్రామంలో పర్యటించి బాధితులను పరామర్శించిన ప్రజాప్రతినిధులు

భారత శక్తి

# అగమ్యగోచరంగా ఇరాన్ భవితవ్యం

పాశ్చాత్య దేశాలూ ఐరాస ఆంక్షలతో ఆర్థిక వ్యవస్థ చిక్కిశల్యమై జీవన వ్యయాలు విపరీతం కావడంతో సామాన్య ఇరానియన్ల బతుకులు అసలే దుర్భరమయ్యాయి. దానికితోడు దశాబ్దాలుగా సమాజ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను తమ ఉక్కు పిడికిలిలో బంధించిపెట్టిన మతఛాందస పాలకులపై అక్కడి ప్రజల్లో ఆగ్రహావేశాలు మిన్నంటుతున్నాయి. నాసిరకం బియ్యం, బంగాళాదుంపలు, బ్రెడ్ ముక్కలతో కడుపు నింపుకోవాల్సిన దౌర్భాగ్యమేంటి అన్న ఆక్రోశం, వస్త్రధారణ మొదలు ప్రవర్తన దాకా అన్నింటిపై అజమాయిషీ చేసే కరకు చట్టాలపై తీవ్ర వ్యతిరేకత కలగలిసి ఇరాన్‌లో ప్రజాందోళనలు ఉవ్వెత్తున ఎగుస్తున్నాయి. నిరసనకారులను ఉగ్రవాదులుగా, విదేశీశక్తులకు తొత్తులుగా ఛీత్కరిస్తున్న పాలకవర్గాల దన్నుతో సైన్యం జరుపుతున్న మారణకాండలో ఇంతవరకు అయిదు వందల మందికిపైగా మరణించారని కథనాలు వెలువడుతున్నాయి. కానీ, హతుల సంఖ్య అంతకు నాలుగు రెట్లు ఎక్కువగా ఉంటుందని స్థానిక మీడియా వర్గాలు వెల్లడిస్తున్నాయి. గౌరవప్రదంగా సంతోషంగా జీవించే రోజుకోసం స్వప్నిస్తూ పోరాటబాట పట్టిన యువత, కార్మికులు, వ్యాపారులు, ఇతర జనసమూహాల ఆకాంక్షలను ఆలకించకుండా ఇరాన్ సర్కారు ప్రయోగిస్తున్న దమననీతి హేయమైనది!


పట్టణీకరణ, పాశ్చాత్యీకరణలకు పట్టంకట్టిన ఆర్థిక విధానాలను దూకుడుగా అమలు చేసిన మహమ్మద్ రెజా షా పహ్లవి– ఆ క్రమంలో ఇరాన్‌లో పరమ నిరంకుశాధికారాలను చలాయించారు. దానిపై తిరగబడిన ప్రజలు 1979లో ఇస్లామిక్ విప్లవానికి జైకొట్టారు. కానీ, ఆపై వారి పరిస్థితి పెనంలోంచి పొయ్యిలోకి పడినట్లయింది. అయతొల్లా ఖొమైనీ, అలీ ఖమేనీల సారథ్యంలో జనజీవితాలు ఛాందసవాద సంకెళ్లలో చిక్కుకుపోయాయి. ఆర్థిక ఆంక్షలూ అస్తవ్యస్త పాలనా విధానాల మూలంగా ఇరానియన్ల ఆశాసౌధాలు కూలిపోయాయి. 1979లో డాలర్‌కు 70 రియాళ్లుగా ఉన్న ఇరాన్ కరెన్సీ మారకం రేటు ఇటీవల రికార్డు స్థాయిలో 14.70 లక్షల రియాళ్లకు పతనమైంది. 2010లో 60వేల కోట్ల డాలర్లుగా ఉన్న జీడీపీ, 2025లో 35,600 డాలర్లకు పడిపోయింది. ద్రవ్యోల్బణం అధికమై నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటడంతో ఒకపక్క సామాన్యులు అష్టకష్టాలు అనుభవిస్తున్నారు. పాశ్చాత్య సంస్కృతిపై నిత్యం నిప్పులుకక్కే అధికారశ్రేణుల పిల్లలు మాత్రం సంపన్న దేశాల్లో స్థిరపడి హాయిగా జీవిస్తున్నారు. ఈ అసమానతల అవ్యవస్థను కూలదోయాలనే ఇరాన్ జనసామాన్యం ఇప్పుడు వీధుల్లో కదంతొక్కుతోంది. ఇదే అదనుగా టెహ్రాన్‌పై అమెరికా యుద్ధానికి దిగితే– దాని విపరిణామాలు తీవ్రంగా ఉంటాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది!

సిరియాలో బషర్ సర్కారు కుప్పకూలడం, తన ప్రాపకంలోని హెజ్‌బొల్లా, హమాస్, హూతీ తిరుగుబాటు వర్గాలు బలహీనపడటంతో పశ్చిమాసియాలో ఇరాన్ ప్రాబల్యం తగ్గింది. నిరుడు ఇజ్రాయెల్‌తో పన్నెండు రోజుల పోరు ఆ దేశ సైనిక, ఆర్థిక వనరులను బాగా దెబ్బతీసింది. కానీ, అమెరికాతో యుద్ధం అనివార్యమైతే హొర్ముజ్ జలసంధి మూసివేతకు ఇరాన్ వెనకాడకపోవచ్చు. అదే జరిగితే చమురు, ఎల్ఎన్‌జీ సరఫరాలకు తీవ్ర ఆటంకాలు ఏర్పడి ఇండియాతో సహా పలు దేశాలు ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవాల్సి రావచ్చు. మధ్యాసియా, యూరప్‌లతో భారత అనుసంధాన ప్రాజెక్టులకూ ఇక్కట్లు తప్పకపోవచ్చు. ఎడతెగని సమరాలతో విశ్వశాంతి దీపం ఇప్పటికే కొండెక్కిపోతున్న నేపథ్యంలో మరో యుద్ధం వాంఛనీయం కాదు. స్వదేశీయుల అభీష్టాలకు విలువిస్తూ ఇరాన్, ఉద్రిక్తతల ఉపశమనానికి చర్చల మార్గాన్ని అనుసరిస్తూ అగ్రరాజ్యం బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన సమయమిది!

# అంతరిక్షం లోకి వెళ్ళిన తొలి భారతీయ వ్యోమగామి రాకేశ్ శర్మ

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

అంతరిక్షం లోకి వెళ్ళిన తొలి భారతీయ వ్యోమగామి రాకేశ్ శర్మ. 1984 ఏప్రిల్ 3 న సోవియట్ యూనియన్ (ప్రస్తుతపు రష్యా) కు చెందిన సోయజ్ టి-11 రాకెట్ ద్వారా మరో ఇద్దరు రష్యన్ వ్యోమగాములతో కల్సి బైకనూర్ అంతరిక్ష కేంద్రం నుంచి అంతరిక్షంలోకి వెళ్ళినాడు. అంతరిక్షంలోకి వెళ్ళిన ప్రపంచపు వ్యోమగాములలో ఇతను 138వ వాడు. రాకేష్ శర్మ 1949 జనవరి 13న భారతదేశంలోని ప్రస్తుత పంజాబ్‌లోని పాటియాలాలో జన్మించారు. శర్మ సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్ , హైదరాబాద్ లో చదివాడు మరియు హైదరాబాద్ నిజాం కళాశాల నుండి పట్టభద్రుడయ్యాడు. అతను జూలై 1966 లో నేషనల్ డిఫెన్స్ అకాడమీలో వైమానిక దళ ఫ్లీబ్‌గా చేరాడు. 1970లో పైలట్‌గా ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లోకి ప్రవేశించాడు. 35వ నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థి, శర్మ 1970లో ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో టెస్ట్ పైలట్‌గా చేరారు. 1984లో స్క్వాడ్రన్ లీడర్ స్థాయికి పదోన్నతి పొంది అనేక స్థాయిల ద్వారా అభివృద్ధి చెందారు. భారత వైమానిక దళం సోవియట్ ఇంటర్‌కోస్మోస్ స్పేస్ ప్రోగ్రామ్‌ల మధ్య ఉమ్మడి కార్యక్రమంలో భాగంగా అంతరిక్షంలోకి వెళ్లేందుకు కాస్మోనాట్ కావడానికి 20 సెప్టెంబర్ 1982న ఎంపికయ్యాడు. 1984లో, శర్మ 3 ఏప్రిల్ 1984 న కజక్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్‌లోని బైకోనూర్ కాస్మోడ్రోమ్ నుండి ప్రయోగించిన సోవియట్ రాకెట్ సోయుజ్ టి-11 లో ప్రయాణించి అంతరిక్షంలోకి ప్రవేశించిన మొదటి భారతీయ పౌరుడు అయ్యాడు. శర్మతో సహా వ్యోమగాములను మోసే సోయుజ్ టి-11 వ్యోమనౌక డాక్ చేయబడింది. షిప్ యొక్క కమాండర్ యూరీ మాలిషెవ్ మరియు ఫ్లైట్ ఇంజనీర్ గెన్నాడి స్ట్రెకలోవ్‌లతో కూడిన ముగ్గురు సభ్యుల సోవియట్-ఇండియన్ అంతర్జాతీయ సిబ్బందిని సల్యూట్ 7 ఆర్బిటల్ స్టేషన్‌కు బదిలీ చేసింది. శర్మ 7 రోజులు, 21 గంటలు, 40 నిమిషాలు సల్యూట్ 7లో గడిపాడు. ఈ సమయంలో అతని బృందం నలభై మూడుతో కూడిన శాస్త్రీయ, సాంకేతిక అధ్యయనాలను నిర్వహించింది. అతని పని ప్రధానంగా బయో-మెడిసిన్ మరియు రిమోట్ సెన్సింగ్ రంగాలలో ఉంది. సిబ్బంది మాస్కోలో అధికారులతో అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీతో సంయుక్త టెలివిజన్ వార్తా సమావేశాన్ని నిర్వహించారు . అంతరిక్షం నుండి భారతదేశం ఎలా ఉందని ఇందిరా గాంధీ శర్మను అడిగినప్పుడు, అతను " సారే జహాన్ సే అచ్చా " (ప్రపంచంలో అత్యుత్తమమైనది) అని బదులిచ్చారు. భారతదేశం బ్రిటీష్ వలస పాలనలో ఉన్నప్పుడు రచించిన ఇక్బాల్ రాసిన దేశభక్తి కవిత యొక్క శీర్షిక ఇది , అది నేటికీ ప్రజాదరణ పొందింది. సోయుజ్ టి-11 లో శర్మ ప్రయాణించడంతో , భారతదేశం అంతరిక్షంలోకి మనిషిని పంపిన 14వ దేశంగా అవతరించింది. శర్మ వింగ్ కమాండర్‌గా పదవీ విరమణ చేసి, తర్వాత 1987లో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ లో చేరారు , హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ నాసిక్ డివిజన్‌లో చీఫ్ టెస్ట్ పైలట్‌గా 1992 వరకు పనిచేశారు, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ యొక్క చీఫ్ టెస్ట్ పైలట్‌గా పని చేయడానికి బెంగళూరుకు వెళ్లారు. శర్మ 2001లో విమానయానం నుండి రిటైర్ అయ్యాడు. శర్మ అంతరిక్షం నుండి తిరిగి వచ్చిన తర్వాత



సోవియట్ యూనియన్ యొక్క హీరో గౌరవాన్ని పొందారు. ఇప్పటి వరకు ఈ గౌరవం పొందిన ఏకైక భారతీయుడిగా మిగిలిపోయాడు. అతనికి,అతని మిషన్‌లోని ఇద్దరు సోవియట్ సభ్యులు మాలిషెవ్, స్ట్రేకలోవ్‌లకు భారతదేశం తన అత్యున్నత శాంతికాల శౌర్య పురస్కారం అశోక చక్రను కూడా ప్రదానం చేసింది.



# పచ్చని పైరును దున్ని నాశనం చేశారని రైతుల గోస.... తమకు న్యాయం చేయాలని మల్లు రైతులు

సూర్యాపేట జనవరి 13భారత్ శక్తి

వారసత్వంగా వచ్చిన తమ పొలంలో సాగు చేసిన పచ్చని పసి పైరును రాత్రికి రాత్రే దున్ని నాశనం చేశారని కోదాడ పరిధిలోని శ్రీరంగపురానికి చెందిన రైతులు మల్లు బిక్షా రెడ్డి, వెంకటరెడ్డిలు కుటుంబ సభ్యులతో కలిసి పురుగుమందు డబ్బాలతో పొలం వద్ద ఆందోళనకు దిగారు. వారసత్వంగా వచ్చిన తమ భూమిని మల్లు వీరారెడ్డి కుమారులు మల్లు వెంకటరెడ్డి, సైదిరెడ్డి,ఏసి రెడ్డిలు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. గత కొంతకాలంగా ఈ వివాదం జరుగుతుందని ఇదే విషయాన్ని కోదాడ ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇటీవల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సర్వే చేసి ఆ 30 కుంటల భూమి తమది అని రిపోర్టు కూడా ఇచ్చారన్నారు. కాగా కొందరి ఒత్తిడి ప్రలోభాలకు లొంగి ఎమ్మార్వో ఆర్ఐ రాసిన రిపోర్టును మార్చి ఈ భూమి తమకు చెందకుండా నివేదికల రూపొందించారని కన్నీరు మున్నీరయ్యారు. ఈ విషయం కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేశానన్నారు. ఇటీవల కాలంలో తమపై దాడులు కూడా జరగడంతో పోలీసులకు మరణ వాంగ్మూలం తో కూడా ఆశ్రయించామని అయినప్పటికీ పోలీసు అధికారులు సైతం తమకు న్యాయం చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. తమపై దాడి చేసి ఆక్రమించుకోవాలని చూస్తున్న వారిపై అధికారులు నాయకుల ఒత్తిడితో ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని వాపోయారు. భూ రికార్డుల ప్రకారం గతంలో వారి బాగా పంపిణీ వచ్చిన భూమి ఎన్ఎస్పీ కాల్వ కింద పోయిందని వీరు అదే పోయిన భూమిని అధికారులకు ముడుపులు అప్పగించి రికార్డు లోకి ఎక్కించుకుని తమ భూమి పైకి దౌర్జన్యంగా వస్తున్నారని కలెక్టర్ జోక్యం చూసుకొని విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో కుటుంబ సభ్యులతో కలిసి కోదాడ ఎమ్మార్వో కార్యాలయం ముందు పురుగుమందు దాగి ఆత్మహత్యలు చేసుకోవడం తప్ప మరో దారి లేదని వాపోయారు..

# 32వ వార్డులో 'గడపగడపకు బిఆర్ఎస్'?

## ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్‌వి

వికారాబాద్ జనవరి 13 భారత్ శక్తి

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగనున్న నేపథ్యంలో వికారాబాద్ పట్టణంలో రాజకీయ వేడి ఒక్కసారిగా పెరిగింది. "మున్సిపల్ పోరుకు గులాబీ సైన్యం సిద్ధం" అనే నినాదంతో భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) శ్రేణులు ఎన్నికల సమరానికి సిద్ధమయ్యాయి.ఈ క్రమంలో భాగంగా వికారాబాద్ పట్టణంలోని 32వ వార్డులో సోమవారం "గడపగడపకు బిఆర్ఎస్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ స్వయంగా పాల్గొని వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వార్డులోని ప్రతి గల్లీని చుట్టేసిన డాక్టర్ మెతుకు ఆనంద్ స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను విన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో వికారాబాద్ పట్టణం సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆయన ప్రజలకు వివరించారు. అదే సమయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, ప్రజా సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందని ఆయన విమర్శించారు.ఈ సందర్భంగా డ్రైనేజీ సమస్యలు, తాగునీటి సరఫరాలో తరచూ ఏర్పడుతున్న అంతరాయాలపై స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై బిఆర్ఎస్ పార్టీ తరఫున పోరాడుతామని, ప్రజల పక్షాన నిలబడతానని డాక్టర్ మెతుకు ఆనంద్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పైపుల దొంగల అరెస్టు

వికారాబాద్ జనవరి 13భారత్ శక్తి

వికారాబాద్ జిల్లా పరిగిలో భారీ పైపుల దొంగతనాల ముఠా గుట్టురట్టు చేశారు పోలీసులు. మిషన్ భగీరథ ప్రాజెక్టుకు సంబంధించిన లక్షల విలువైన డీఐ పైపులను దొంగిలిస్తున్న ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. గత నెలలో పరిగి బ్రిలియంట్ స్కూల్ వద్ద 13 లక్షల విలువైన పైపులను దొంగిలించిన ఈ ముఠా అదే ప్రాంతంలో మరోసారి చోరీకి యత్నిస్తుండగా పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.నిందితులు గతంలో వికారాబాద్ మరియు నల్గొండ జిల్లా హాలియాలో కూడా వరుస చోరీలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. హాలియా కేసులో జైలుకు వెళ్లి బెయిల్ పై వచ్చిన వారం రోజులకే మళ్లీ దొంగతనానికి వచ్చి పోలీసులకు చిక్కారు. వీరి నుంచి 4 లక్షల నగదు, ఒక డీసీఎం వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు ఛేదించిన పోలీస్ టీమ్ ను అడిషనల్ ఎస్పీ అభినందించారు.

# రెవెన్యూ సర్వీసెస్ జిల్లా అధ్యక్షుడిగా సత్యనారాయణ

మచిలీపట్నం జనవరి 13భారత్ శక్తి

ఏపీ రెవెన్యూ సర్వీసెస్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు ఉత్కంఠభరితంగా జరిగాయి. జిల్లా అధ్యక్షునిగా పేపేటి సత్యనారాయణ ఘన విజయం సాధించారు. జిల్లాలో మొత్తం 66 ఓట్లకు గాను 63 ఓట్లు పోలైయాయి. 10 ఓట్ల మెజార్టీతో పేపేటి సత్యనారాయణ విజయం సాధించారు. లోకరాజు ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైయారు. ఎన్నికల అధికారిగా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బత్తిన రామకృష్ణ వ్యవహరించారు. రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ అన్నారు.

# మశీదు మాన్యం లో వంద మంది పోలిసులతో కార్డన్ సెర్చ్

## 66 ద్విచక్రవాహనాలు, 6 ఆటోలు, 6 కత్తులు, 6 కొడవల్లు, 6 గడ్డపారలు, 10 గ్రాముల బంగారం స్వాధీనం,

వినుకొండ:- జనవరి 13భారత్ శక్తి

పట్టణంలోని మశీదు మాన్యం లో నర్సరావుపేట డిఎస్పీ హనుమంతరావు అధ్వర్యంలో పట్టణ, రూరల్ సీఐ లు ప్రభాకర్, బ్రహ్మయ్య, పలువురు సిఐ లు, ఎస్ఐ లు, 80 మంది సిబ్బంది తో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో ఎటువంటి రికార్డులు లేని 66 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలు, 6 కత్తులు, 6 కొడవల్లు, 6 గడ్డపారలు, కర్ణాటక కు ఒక చెందిన దొంగను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 10 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు.ఈ సంధర్భంగా డిఎస్పీ హనుమంతరావు మాట్లాడుతూ మశీదు మాన్యం లో కొందరు వ్యక్తులు చేరి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, దాని వల్ల మశీదు మాన్యం కు చెడ్డ పేరు ఏర్పడుతుందని దాన్ని తొలగించుకునే బాధ్యత స్థానికులదేనని, మశీదు మాన్యంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని తరిమి కొట్టాలని, అవసరమైతే పోలిసుల సహకారం తీసుకోవాలని స్థానికులకు తెలిపారు.

# బషీరాబాద్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న గ్రామస్తులు

భీంగల్ జనవరి 13భారత్ శక్తి

కమ్మర్పల్లి మండలం లోని బషీరాబాద్ గ్రామంలో సోమవారం గ్రామస్తులందరూ కలిసి గ్రామ భద్రత కోసం (22) సీసీ కెమెరాల ఏర్పాటు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీమ్గల్ సీఐ పొన్నం సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తులను అభినందించారు.

ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు, శాంతి భద్రతల పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. గ్రామస్తులు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి ఎస్సై జి. అనిల్ రెడ్డి, సర్పంచ్, ఉప సర్పంచ్, మ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులందరూ సమిష్టిగా ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం వల్ల గ్రామంలో భద్రత మరింత పెరుగుతుందని, ఇది ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు.

# జర్నలిస్టుల పోరుయాత్ర ఆరంభం

## గట్టమ్మ నుంచి మేడారం వరకు పోరు యాత్ర

ములుగు జనవరి 13 భారత్ శక్తి



ములుగు జిల్లా గట్టమ్మ ఆలయం వద్ద నుంచి అఖిల భారతీయ జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జర్నలిస్టుల ప్రజా పోరుయాత్ర ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి సంస్థ జాతీయ అధ్యక్షులు ఇసంపల్లి భాస్కరుడు (వేనన్న), చైర్మన్ చుంచు కుమార్, రాష్ట్ర అధ్యక్షులు పరకాల సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ కళాకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధార దేవేందర్, చుంచు సాలమ్మ జెండా ఊపి జర్నలిస్టుల ప్రజా పోరుయాత్రను అధికారికంగా ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జాతీయ అధ్యక్షులు వేనన్న మాట్లాడుతూ, సమాజ హితం కోసం అహర్నిశలు శ్రమిస్తూ ప్రజలకు?ప్రభుత్వాలకు మధ్య వారధులుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇప్పటికీ తగిన రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాన్ని నిర్భయంగా రాస్తున్న కారణంగానే జర్నలిస్టులు తరచూ దాడులు, వేధింపులకు గురవుతున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ చట్టం ఉన్నట్లే, జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేకంగా "జర్నలిస్ట్ అట్రాసిటీ యాక్ట్" తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికి ఒక ముసాయిదా కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ చట్టం జర్నలిస్టులకు ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సమాజంలోని అవినీతి, అక్రమాలు, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్న జర్నలిస్టులను రక్షించకపోతే ప్రజాస్వామ్యానికే ప్రమాదమని వేనన్న హెచ్చరించారు. జర్నలిస్టుల భద్రత కోసం ఐక్య పోరాటమే ఏకైక మార్గమని, అందుకే ఈ ప్రజా పోరుయాత్రను ప్రారంభించామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమి ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బింగి సుధాకర్, అఖిల భారతీయ జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రధాన కార్యదర్శి జైపాల్ సింగ్, సీనియర్ జర్నలిస్ట్ తాళ్ళపెల్లి రమేష్ గౌడ్, నివాస్ న్యూస్ సంపాదకులు, సీనియర్ జర్నలిస్ట్ బజ్జూర్ల శ్రీనివాస్, మన దునియా సంపాదకులు ఆకుల సుధాకర్ తదితరులు పాల్గొని పోరుయాత్రకు పాల్గొన్నారు తెలిపారు.

# కోడిపందెలు చట్ట విరుద్ధం

## అతిక్రమిస్తే కఠిన చర్యలు

కాకినాడ జనవరి 13భారత్ శక్తి



ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాలు, జంతు క్రూరత్వ నిరోధక, గేమింగ్ చట్టాల ప్రకారం హింసాత్మకమైన కోడి పందాలు పూర్తిగా నిషిద్ధమని, వీటిని అతిక్రమించి ఏవరైన కోడిపందాలు నిర్వహిస్తే కఠిన శిక్షలు చేపట్టడం జరుగుతుందని కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంక్రట్రావు స్పష్టం చేశారు.

కాకినాడ జిల్లా కలెక్టర కార్యాలయంలోని గ్రివెన్స్ హాలులో డిఆర్ఓ జె. వెంకట్రావు, అడిషనల్ ఎస్పీ ఎస్.శ్రీనివాసరావు సంయుక్తంగా ప్రెస్ మీట్ నిర్వహించి సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు, జూదాల నిషేధంపై జిల్లా యంత్రాంగం చేపట్టిన కార్యాచరణలను మీడియాకు వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పండుగ సాంప్రదాయాల పేరిట కోడి పందాల నిర్వహణ క్రూరమైన వినోదమని, వీటిని నిషేధంపై రాష్ట్ర హైకోర్టు నిర్ధిష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. అలాగే జంతువుల పట్ల క్రూరత్వ నిరోధక చట్టం, 1960 , ఆంధ్రప్రదేశ్ గేమింగ్ చట్టం , 1974 ప్రకారం కోడిపందాలు, జూదాలు శిక్షార్హమైన నేరాలని ఆయన తెలిపారు. కోడిపందాల నిర్వహణకు వ్యవసాయ భూములు, తోటలు, ప్రయివేట్ స్థలాలు ఎక్కడా నిర్వహణకు అనుమతి లేదని, కోడిపందాలు, జూదాల నిర్వాహకులతో బాటు, వాటిలో పాల్గొనేవారు , ప్రోత్సహించేవారు, బరులు ఏర్పాటు చేసిన భూమి యజమానులు, పందేలు ఒడ్డేవారు, బరుల వద్ద మద్యం విక్రయించేవారు ఈ చట్టల క్రింద కఠిన శిక్షలకు పాత్రులౌతారని డిఆర్ఓ సుస్పష్టం చేసారు. కోడిపందాలు, జూదాల నిర్వహణను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీస్, పశు సంవర్ధన తదితర శాఖల సమన్వంతో జిల్లా యంత్రాంగం పటిష్టమైన కార్యాచరణ అమలుకు జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. ఇందుకు మండల స్థాయిలో తహసిల్దారు, స్టేషన్ హౌస్ ఆఫీసర్, మండల పశుసంవర్ధక అధికారి, ఇద్దరు కానిస్టేబుళ్లు, ఫొటోగ్రాఫర్ల తో ఏర్పాటు చేసిన బృందాలు కోడిపందాలు, జూదాలపై నిశతమైన నిఘా, విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. డివిజన్ స్థాయిలో ఆర్డిఓలు, ఎస్డిపిఓలు నిషేధ అమలును పర్యవేక్షిస్తారని, జిల్లా స్థాయిలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరక్టర్ సమన్వయ అధికారిగా వ్యవహరిస్తారని తెలియజేసారు. గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీలు, గ్రామ,వార్డు సచివాలయ సిబ్బందితో నిఘా ఉంచామన్నారు. నిషేధ అమలుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కంట్రోలు రూమ్ ఏర్పాటు చేసామని తెలిపారు...

# సికింద్రాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

సికింద్రాబాద్.. జనవరి 13 భారత్ శక్తి



సికింద్రాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమం తీవ్రతరం చేయనున్నట్లు మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. హలో సికింద్రాబాద్ లీ ప్యాలెస్ లో జరిగిన కార్యక్రమానికి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, కార్పొరేటర్లు హాజరయ్యారు. ప్రజల హక్కులు కాలరాస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని దెబ్బకొట్టే కుట్ర చేస్తున్న ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సికింద్రాబాద్ ను ముక్కలు చేస్తే ప్రభుత్వాన్ని ముక్కలు చేస్తామని హెచ్చరించారు.

సికింద్రాబాద్ అస్థిత్వం,ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ప్రభుత్వ పీఠాన్ని కదిలిస్తామన్నారు. ఈ నెల 17 న నల్ల బ్యాడ్జిలతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి క్లాక్ టవర్,ప్యారడైజ్ మీదుగా గాంధీ ఆస్పత్రి వరకు శాంతియుత ర్యాలీ నిర్వహిస్థామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు,వర్తకులు, వాణిజ్య,వ్యాపారులను భాగస్వామ్యం చేసి ఉద్యమాన్ని నిర్వహిస్తామన్నారు. సికింద్రాబాద్ లో రైల్ రోకో, బంద్ లు,నిరవధిక దీక్షలతో పాటు అవసరమైతే ఆమరణ దీక్ష చేస్తామని అన్నారు. సికింద్రాబాద్ కార్పొరేషన్ తోపాటు సికింద్రాబాద్ జిల్లాను ఏర్పాటు చేసేంత వరకు పోరాటం ఆగదని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల వాళ్ళు భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేయకుండా చారిత్రక పేర్లను మార్చి ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ అంశంపై ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తే లేదని న్యాయపరంగా పోరాటం చేస్తామన్నారు.

డివిజన్ల పునర్విభజన తప్పుల తడకగా ఉందని మేయర్ కు తెలియకుండా పునర్విభజన చేశారన్నారు.

# భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలల చాటిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద

## విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి జనవరి 13 భారత్ శక్తి





వివేకానంద జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వనపర్తి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో నిర్వహించిన వేడుకల్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా స్వామి వివేకనంద విగ్రహానికి ఓ౦ం పూలమాలలు వేసి నివాళులు అర్పించారుస్వామి వివేకానంద జయంతిని యువజన దినోత్సవం గా జరుపుకుంటారని, యువకులు ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేయాలన్నారుకార్యక్రమంలో వివేకానంద జిల్లా కమిటీ సభ్యులు కోటేశ్వర్ రెడ్డి భాను ప్రసాద్ పిచ్చయ్య రాజశేఖర్ రెడ్డి రామకృష్ణ గౌడ్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు చీరల చందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, వనపర్తి పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ముగ్గుల్లో ప్రతిబింబించిన సమాజ అవగాహన

## – బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష

పెద్దపల్లి జనవరి 13 భారత్ శక్తి

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లాలోని మహిళా సోదరీమణుల్లో నూతన ఉత్సాహాన్ని, కళాత్మక స్ఫూర్తి ని నింపేందుకు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రంగవల్లి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీలకు పట్టణంలోని శాంతినగర్‌లోని గీతాంజలి మరియు సింధూర ఐటీఐ కళాశాల మైదానం వేదికైంది. ముఖ్య అతిథిగా హాజరైన దాసరి ఉష, గీతాంజలి స్కూల్ సెక్రటరీ కరస్పాండెంట్ శ్రీమతి రేపాల రజితతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. పెద్దపల్లి నలుమూలల నుంచి తరలివచ్చిన మహిళలు, విద్యార్థినులు సాంప్రదాయ ముగ్గులతో పాటు,అన్నదాత కష్టాలు, సైనికుల త్యాగాలు, మహిళా శక్తి వంటి సామాజిక సందేశాలను ప్రతిబింబిస్తూ అద్భుతమైన ముగ్గులను తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ మహిళలు సాంప్రదాయాలతో పాటు,సామాజిక అవగాహన ను ప్రతిబింబించే అంశాలను ఎంచుకోవడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమం మహిళల్లో ఉత్సాహాన్ని నింపిందని,భవిష్యత్తులోనూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్ర మాలు కొనసాగుతాయ ని తెలిపారు. అనంతరం విజేతల కు దాసరి ఉష,శ్రీమతి రేపాల రజిత బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో జేఏసీ వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్,వైస్ చైర్మన్ కొండి సతీష్,మహిళా కన్వీనర్ సిరవేణి స్వప్న,కన్వీనర్లు అబ్దుల్ మాలిక్,ఏ. అరుణతో పాటు స్థానిక యువజన బృందాలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుందాం

పెద్దపల్లి జనవరి 13 భారత్ శక్తి

మన సంస్కృతి సంప్రదాయా లను పరిరక్షించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందని బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి సరోజ సత్యనారా యణ పిలుపుని చ్చారు. మండలం లోని మూలసాలలో గ్రామ పంచాయితీ, సర్పంచ్ జూపాక శ్వేత ఆద్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించా రు. ఈ పోటీల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంద మైన రంగవల్లులు అలంకరిం చారు.

# యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలి

## పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి జనవరి 13 భారత్ శక్తి



యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని రాణించాలని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి స్థానిక అయ్యప్ప దేవాలయం వరకు యువతకు క్రీడల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా యువజన, క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ టార్చ్ ర్యాలీలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లా డుతూ యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను అనేక రకాలుగా ప్రోత్సహిస్తుం దని అన్నారు. క్రీడల పట్ల అందరికీ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి వరకు, జిల్లా స్థాయి వరకు అలాగే రాష్ట స్థాయి వరకు రెండోవ ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్ 2025 ద్వారా టార్చ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టార్చ్ ర్యాలీ నేపథ్యంలో రాష్ట వ్యాప్తంగా క్రీడల్లో యువత ముందుకు రావాలని తెలంగాణ రాష్టం పేరును మరింత ముందుకు తీసుకెళ్లానే సంకల్పం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, యువత, పలు క్రీడా సంస్థల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లెక్చరర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

సికింద్రాబాద్.. జనవరి 13 భారత్ శక్తి

విద్యార్థి మృతికి కారణమైన లెక్చరర్లపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమాఖ్య కమిటీ (టీఏఎస్ఎస్) డిమాండ్ చేసింది. మారేడ్ పల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థి మృతికి నిరసనగా మారేడ్ పల్లి ఎమ్మార్వో కార్యాలయం వద్ద బాలల హక్కుల పరిరక్షణ వేదిక, తల్లుల సంఘంతో కలసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తల్లుల సంఘం రాష్ట్ర కన్వీనర్ భాగ్యలక్ష్మి, టాస్ రాష్ట్ర కన్వీనర్ మైత్రీ మాట్లాడుతూ పీరియడ్స్ గురించి అవమానకరంగా మాట్లాడి విద్యార్థి మృతికి ఇద్దరు లెక్చరర్లు కారణం అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ లెక్చరర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేసారు. అంతేకాకుండా విద్యాశాఖ అధికారులు కూడా ఎప్పటికప్పుడు కళాశాలలను, పాఠశాలలచేంజ్ సందర్శించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు.

# యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలంటే క్రీడలు ఎంతో అవసరం

జయశంకర్ భూపాలపల్లి. జనవరి 13 భారత్ శక్తి

యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలంటే క్రీడలు ఎంతో అవసరమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లిగోరి మండల కేంద్రంలోని స్థానిక హైస్కూల్ గ్రౌండ్లో వివిధ యూత్ అసోసియేషన్ల వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్, వాలీబాల్ మరియు షటిల్ క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై, లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలంటే క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా క్రీడా రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. యువత క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడాకారులకు సూచించారు. స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా..,కొత్తపల్లిగోరి మండలంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...స్వామి వివేకానంద బోధనలు యువతకు మార్గదర్శకమని అన్నారు. యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ,దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, సేవాభావం,దేశభక్తి వంటి విలువలను స్వామి వివేకానంద యువతలో నాటారని గుర్తు చేశారు. యువత స్వామి వివేకానంద ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. సమాజ హితానికి పని చేయాలనే తత్వాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులు, నాయకులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానం చేశారు.



# మేరు కుల సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు

## మంత్రి శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలిపిన మేరు కులస్తులు

మంథని జనవరి 13 భారత్ శక్తి

మంథని మేరు కుల సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు. మంథని పురపాలక సంఘం ఏర్పాటు చేసిన శిలాఫలకం వద్ద మంత్రి శ్రీధర్ బాబు కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ నిర్వహించగా మేరు కుల సంఘ నాయకులు సైతం కొబ్బరికాయలు కొట్టి భూమి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేరు కులస్తులు మంత్రి శ్రీధర్ బాబును శాలువాలతో ఘనంగా సన్మానించారు. మంథని పట్టణ మేరు కులస్తుల అభ్యర్థన మేరకు మూడు గుంటల భూమిని ప్రభుత్వ పరంగా కేటాయించి, 20 లక్షల రూపాయలను మంజూరు చేయించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంత్రి శ్రీధర్ బాబు భూమి పూజ నిర్వహించడం పట్ల మేరు సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. మంథని పట్టణం శివారులోని మాత శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం ముందు మదన పోచమ్మ దేవాలయం ప్రక్కన మేరు సంఘంతో పాటు పూసల సంఘం (20 లక్షలు),నాయి బ్రాహ్మణ సంఘం (20 లక్షలు), కుమ్మరి సంఘం (20 లక్షలు) స్వర్ణకారుల సంఘం (20 లక్షల) తో నిర్మించబోతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం నాయకులు పెండ్యాల రామ్ కుమార్, రాపర్తి సంతోష్, పెండ్యాల తిరుమలయ్య, మాడిశెట్టి రాజేశ్వర్, గూడూరి ధనుంజయ, గట్ల శ్రీకాంత్, మంథని రాజు, పెండ్యాల శ్రీధర్, పెండ్యాల చంద్రశేఖర్, మాడిశెట్టి నరేష్, పెండ్యాల అనిత, పెండ్యాల శ్రీనిధి లతో మేరు కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాల్లో ప్రత్యేక ఆకర్షణగా పందెం కోళ్లు ఎన్ని రకాలు తెలుసా...?

భద్రాద్రి కొత్తగూడెం జనవరి 13 భారత్ శక్తి

గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి పండుగకు పందెం కోళ్లకు ప్రత్యేక స్థానం ఉంది. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయంలో రంగురంగుల ఈకలు, బలమైన శరీర నిర్మాణం కలిగిన కోడిపుంజులు బరిలోకి దిగుతుంటాయి. ఒక్కో రకానికి ఒక్కో ప్రత్యేకత ఉండటంతో వీటిపై ఆసక్తి పెరుగుతోంది.పందెం బరిలో ప్రధానంగా కనిపించే కోడిపుంజుల్లో పూల కోడిపుంజు ఒకటి. దీని శరీరంపై పూల మాదిరిగా వివిధ రంగుల ఈకలు ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.పింగళ కోడిపుంజు తెలుపు రెక్కలతో పాటు అక్కడక్కడా నలుపు, గోధుమ రంగు ఈకలతో కనిపిస్తుంది.ముదురు నల్లటి రంగుతో బలమైన శరీరాకృతిని కలిగి ఉండే నల్లబోర కోడిపుంజు పోటీల్లో ఎక్కువ దూకుడుతో నిలుస్తుంది.అలాగే, ఎరుపు రంగు ఎక్కువగా ఉండి ఈకలు పొడిగా మెరుస్తూ కనిపించే ఎర్రపొడ కోడిపుంజు కూడా ప్రత్యేక గుర్తింపు పొందింది.ముంగిస జంతువును తలపించే జూలు రంగు ఈకలతో ఉండే ముంగిస కోడిపుంజు పందెం కోళ్లలో మరో ప్రత్యేక రకం.లైట్ గోల్డెన్ కలర్‌లో మెరిసే ఈకలతో ఆకర్షణీయంగా కనిపించే అబ్రాసు కోడిపుంజు, తెలుపు?లేత ఎరుపు రంగుల ఈకల మిశ్రమంతో ఉండే గేరువా కోడిపుంజు కూడా సంక్రాంతి బరిలో ఎక్కువగా కనిపిస్తాయి.సంక్రాంతి పండుగను మరింత ఉత్సాహంగా మార్చే ఈ పందెం కోళ్లు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

# క్రీడలతో పల్లె నుంచి ప్రపంచ స్థాయి వరకు గుర్తింపు పొందవచ్చు : ఎమ్మెల్యే మేఘారెడ్డి.

వనపర్తి. జనవరి 13 భారత్ శక్తి

క్రీడలతో పల్లె నుంచి ప్రపంచ స్థాయి గుర్తింపును పొందవచ్చునని, యువతి, యువకులు, విద్యార్థులు ఉన్నత విద్యతోపాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి రానించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పెద్దమందడి మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ క్రీడాకారుడు స్వర్గీయ పవన్ కుమార్ జ్ఞాపకార్థం నిర్వహించే జిల్లాస్థాయి క్రికెట్ క్రీడా పోటీలను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గ్రామీణ స్థాయిలో నిర్వహించే ఇలాంటి క్రీడా పోటీలతో యువకుల మధ్య స్నేహభావం పెంపొందుతోందని, దాంతోపాటు దేహదారుద్యం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.క్రికెట్ క్రీడా ఆడుతూనే నాగర్ కర్నూల్ లోని క్రికెట్ మైదానంలో కుప్పకూలి అక్కడే మృతి చెందిన క్రికెట్ క్రీడాకారుడు స్వర్గీయ పవన్ కుమార్ జ్ఞాపకార్థం ఈ క్రీడలు నిర్వహించే నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలియజేశారు.ఈ క్రీడను నిర్వహించేందుకు సహకరించిన యువకులకు గ్రామ గ్రామ పెద్దలను సైతం ఎమ్మెల్యే అభినందించారు.క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలని జన్మనిచ్చిన గ్రామానికి కన్న తల్లిదండ్రులకు యువకులు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఆయన క్రికెట్ ఆట ఆడి పోటీలను





ప్రారంభించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగా రవి, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్య రెడ్డి, మణిగిల్ల మాజీ సర్పంచ్ కొండా రవీందర్ రెడ్డి, పెద్దమందడి మాజీ ఉపసర్పంచ్ జావేద్, న్యాయవాది త్రినాథ్, రాఘవేందర్, నాయకులు నరేష్ పలువురు నాయకులు, కార్యకర్తలు యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధీ హామీ పథకం పేరు మార్పు దారుణం

సికింద్రాబాద్.. జనవరి 13 భారత్ శక్తి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చిన కేంద్ర ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షుడు దీపక్ జాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 20 నుండి పది రోజులపాటు సికింద్రాబాద్ లోని పలు ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ వివిధ కార్యక్రమాల ద్వారా నిరసన చేపట్టనున్నట్లు వెల్లడించారు. మహాత్మా గాంధీ పేరును తొలగించి వి బి జి రాం జీ పేరుతో చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. గ్రామీణ ప్రజల కోసం 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాన్ని ప్రజల నుండి దూరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త కుట్రకు తెరలేపిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా మహాత్మా గాంధీ పేరును తొలగించిందని ఆరోపించారు. ప్రజల హక్కులను కాలరాస్తూ, బడుగు బలహీన వర్గాలకు భంగం కలిగే విధంగా ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చి తీరని అన్యాయం చేస్తుందని అన్నారు. గ్రామసభ, ప్రజల అభీష్టం మేరకు కాకుండా కేంద్ర ప్రభుత్వం కాంట్రాక్టర్లను నియమించి వారికి అనుగుణంగా ఈ చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. నూతన చట్టాన్ని తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దుచేసి పాత చట్టాన్ని అమలుపరిచే వరకు పోరాటం చేస్తామని అన్నారు.

# జగన్ అలజడి కోసం ప్రయత్నిస్తున్నారు

విజయవాడ, జనవరి 13 భారత్ శక్తి



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి బెంగళూరు ప్యాలెస్‌లో మకాం వేయడంపై తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఏపీలో కుట్రలను అమలు చేసేందుకు జగన్ బెంగళూరులో ఒక బ్యాక్ ఆఫీస్ ను ఏర్పాటు చేసుకున్నారని ఆయన ఆరోపించారు. బెంగళూరు అనేది జగన్ జన్మస్థలం కాదు, కనీసం ఆయన నియోజకవర్గం కూడా కాదని.. పార్టీ కేంద్ర కార్యాలయం ఉన్న హైదరాబాద్‌ను వదిలి యలహంక ప్యాలెస్‌లోనే ఎందుకు ఉంటున్నారని యనమల ప్రశ్నించారు. త న అవినీతి సంపదను దాచుకోవడానికి, చీకటి ఒప్పందాలకు ఆ ప్యాలెస్‌ను కేంద్రంగా మార్చుకున్నారని ఆయన విమర్శించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా జగన్ బెంగళూరు కేంద్రంగానే అనేక కుట్రలకు తెరలేపారని యనమల ఆరోపించారు. నాడు అధికారాన్ని అడ్డం పెట్టుకుని సాగించిన అవినీతి కార్యకలాపాల వల్లే జగన్ ఆస్తులు అమాంతం పెరిగిపోయాయని పేర్కొన్నారు. జగతి పబ్లికేషన్స్, భారతీ సిమెంట్స్ వంటి సంస్థలు జగన్ అవినీతి పుత్రికలేనని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, బడుగు బలహీన వర్గాలను అణగదొక్కుతూ జగన్ తన ఆర్థిక సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారని మండిపడ్డారు. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ తాజాగా విడుదల చేసిన నివేదికను యనమల ఈ సందర్భంగా ప్రస్తావించారు. గత ఐదేళ్ల కాలంలో జగన్ సహా పలువురు వైసీపీ కీలక నేతల ఆస్తులు ఏకంగా 600 శాతం మేర పెరగడంగ్భ్రాంతి కలిగిస్తోందని ఆయన అన్నారు. కేవలం అవినీతి మార్గంలో సంపాదించడం వల్లే ఇంతటి భారీ వృద్ధి సాధ్యమైందని, వైసీపీ నేతలు సామాన్య నియో రిచ్ క్లబ్ నుంచి ఇప్పుడు ఏకంగా వరల్డ్ సూపర్ రిచ్ క్లబ్ 'లో చేరుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజల సొమ్మును దోచుకుని తమ వ్యక్తిగత ఆస్తులను పెంచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగిందని విమర్శించారు. ప్రస్తుతం ఏపీలో అశాంతి సృష్టించేందుకు, కుట్రలు పన్నేందుకే జగన్ బెంగళూరును వేదికగా చేసుకున్నారని యనమల స్పష్టం చేశారు. ఐదేళ్ల కాలంలో పోగేసిన అవినీతి సంపదను రక్షించుకోవడానికి, రాజకీయంగా లబ్ధి పొందడానికి ఆయన వ్యూహం పన్నుతున్నారని ఆరోపించారు. జగన్ వ్యవహారశైలిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ఆయన బెంగళూరు మకాం వెనుక ఉన్న అసలు రహస్యాలను ప్రజలు గమనిస్తున్నారని యనమల రామకృష్ణుడు హెచ్చరించారు.

# బండ్ల గణేష్ మహా పాదయాత్ర - షాద్ నగర్ - తిరుపతి

విజయవాడ, జనవరి 13 భారత్ శక్తి



నటుడిగా ఎంట్రీ ఇచ్చి నిర్మాతగా తనకంటూ ఓ స్పెషల్ క్రేజ్ సంపాదించుకున్నారు ఫేమస్ ప్రొడ్యూసర్ బండ్ల గణేష్. ఆ తర్వాత పాలిటిక్స్‌లోకి వెళ్లి సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చారు. తాజాగా ఆయన చంద్రబాబుపై అభిమానంతో మహా పాదయాత్ర నిర్వహించనున్నారు.బండ్ల గణేష్‌కు ఏపీ సీఎం చంద్రబాబు అంటే చాలా అభిమానం, గౌరవం. గతంలో పలు సందర్భాల్లో ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు అరెస్ట్ సమయంలో తీవ్ర ఆవేదన చెందారు. ఆయన ఎలాంటి మచ్చ లేకుండా విడుదలవ్వాలని శ్రీవారికి మొక్కుకున్నారు. ఆ కోరిక తీరడంతో ఇప్పుడు మహా పాదయాత్ర చేపడుతున్నారు.షాద్ నగర్ నుంచి తిరుమల వరకూ బండ్ల గణేష్ మహా పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ నెల 19 నుంచి షాద్ నగర్‌లో తన స్వగృహం నుంచి పాదయాత్ర ప్రారంభం కానుంది. దీని కోసం భారీ కార్యక్రమం నిర్వహించనున్నారు. కాలినడకన తిరుమల చేరుకుని శ్రీవారిని దర్శించుకోనున్నారు.గత కొద్ది రోజులుగా పాలిటిక్స్‌కు దూరంగా ఉన్న బండ్ల గణేష్ మళ్లీ సినిమాల నిర్మాణం వైపు అడుగులు వేస్తున్నారు. దాదాపు పదేళ్ల తర్వాత నిర్మాతగా రీఎంట్రీ ఇవ్వబోతున్నారు. 'బిజి బ్లాక్ బస్టర్స్' పేరిట రీసెంట్‌గా న్యూ బ్యానర్ స్టార్ట్ చేశారు. స్టోరీ చెప్పడంలో డెడికేషన్, నిజాయతీగా ఉన్న వారికి ఈ బ్యానర్ సపోర్ట్ చేస్తుందని అన్నారు. న్యూ టాలెంట్ ఎంకరేజ్మెంట్, డిఫరెంట్ స్టోరీస్ స్వీకరించేందుకు ఈ బ్యానర్ కట్టుబడి ఉంటుందని చెప్పారు. దీంతో కొత్త బ్యానర్‌లో ఫస్ట్ మూవీ కొత్త వారితో చేస్తారా? లేదా స్టార్ హీరోతోనా? అనే సస్పెన్స్ నెలకొంది.బండ్ల గణేష్ నటన తర్వాత 'పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్స్' బ్యానర్‌ను స్థాపించి మాస్ మహారాజ రవితేజతో 'ఆంజనేయులు' తీశారు. ఈ మూవీకి మిక్స్‌డ్ టాక్ వచ్చినా రవితేజ, బ్రహ్మానందం కామెడీ సీన్స్ అదిరిపోయాయి. ఆ తర్వాత పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో 'గబ్బర్ సింగ్' తీయగా ఇది సంచలన విజయం సాధించింది. ఆ తర్వాత ఎన్టీఆర్‌తో బాద్‌షా, టెంపర్, అల్లు అర్జున్‌లతో 'ఇద్దరమ్మాయిలతో' మూవీస్ నిర్మించారు. తాజాగా మరో బ్యానర్ స్థాపించి మూవీస్ తీయబోతున్నారు.

# రష్..రష్ గా బస్టాండ్లు, రైల్వేస్టేషన్

హైదరాబాద్, జనవరి 13 భారత్ శక్తి

తెలుగు వారికి పెద్ద పండగ సంక్రాంతి. ఎంత దూరంలో ఉన్నాసరే సంక్రాంతికి ఊరు వెళ్లాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉంటుంది. అందుకే సొంతూళ్లకు బయల్దేరే వారితో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని రోడ్లు జామ్ అయ్యాయి. బతుకుదెరువు కోసం వచ్చి వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా ఏదో వాహనం



పట్టుకొని ఊరికి వెళ్దామని బయల్దేరడంతో ఆర్టీసీ బస్‌లు, ట్రైన్స్, ప్రైవేటు వాహనాలు అన్నీ కూడా కిటకిటలాడుతున్నాయి. ఇలా పట్టణాల నుంచి పల్లెలకు వెళ్తున్న జనంతో రోడ్లు కిక్కిరిసి పోగా, రైల్వేస్టేషన్లు, బస్టాండ్, విమానాశ్రయాలు కూడా రద్దీగా మారాయి. ఏటా కనిపించిన దృశ్యాలే సీన్లే రిపీట్ అయ్యాయి. తెలుగు రాష్ట్రాల సరిహద్దుల్లో వాహనాలు బారులు తీరాయి. సంక్రాంతికి వెళ్లే వాహనాలతో టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలోమీటర్లు కొద్ది వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నా రద్దీని నియంత్రించడం అధికారుల వల్ల కాలేదు. టోల్ ప్లాజాల వద్దే కాకుండా హైదరాబాద్ శివారు ప్రాంతాలు, బెంగళూరు శివార్లలో ట్రాఫిక్ జామ్ జనాలకు చుక్కలు చూపిస్తోంది. ప్రస్తుతం ఈ ట్రాఫిక్ క్లియర్ అవ్వడానికి గంటల సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. సంక్రాంతి రద్దీని తట్టుకునేందుకు రైల్వే శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రెగ్యులర్‌గా నడిచే రైళ్లకు అదనంగా ట్రైన్స్ కలిపి మొత్తంగా 800లకుపైగా ట్రైన్స్‌ను నడుపుతోంది. వీటిలో కేవలం సంక్రాంతికి వెళ్లే వారి కోసమే 150కిపైగా ట్రైన్స్ రన్ చేస్తోంది. ఎన్ని ట్రైన్స్ నడుపుతున్నా ఊరికి వెళ్లే ప్రయాణికులకు మాత్రమే సీట్లు లభించడం లేదు. ఆన్‌లైన్‌లో రిజర్వేషన్లు పెట్టిన క్షణాల్లోనే ఫుల్ అవుతన్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, ఒడిశా, బెంగాల్, కర్ణాటక వెళ్లే ట్రైన్స్ కిటకిటలాడుతున్నాయి. ట్రైన్స్ ఏర్పాటు చేయడమే కాకుండా రైల్వేస్టేషన్లపై ఒత్తిడి తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రత్యేక బుకింగ్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మెషిన్లు అందుబాటులోకి తీసుకొచ్చారు. దీనికి తోడు ఆన్‌లైన్‌లో కూడా సాధారణ టికెట్ తీసుకునే ఫెసిలిటీ తీసుకొచ్చింది రైల్వే శాఖ. వీటిపై రాయితీ కూడా ఇస్తోంది.ట్రైన్స్‌లో టికెట్ దొరకని వారు బస్‌లవైపు చూస్తున్నారు. అందుకే రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన రోడ్ రవాణా సంస్థలు ప్రత్యేక బస్‌లను ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్‌తో పోల్చుకుంటే తెలంగాణ ఎక్కువ స్పెషల్ బస్‌లను వేసింది. వాటికి స్పెషల్ ప్రైస్ పెట్టింది. ఆంధ్రప్రదేశ్ మాత్రం రాష్ట్రంలో వేర్వేరు ప్రాంతాలకు ప్రత్యేక సర్వీస్‌లు నడుపుతోంది. గతంతో పోల్చుకుంటే ఈసారి ప్రత్యేక సర్వీస్‌లు ఎక్కువగా లేకపోవడంతో జనాలకు ప్రైవేటు ఆపరేటర్లు దిక్కు అయ్యారు. సంక్రాంతి రద్దీని దృష్టిలో పెట్టుకొని సాధారణ ఛార్జీలే వసూలు చేయాలని ప్రైవేటు ఆపరేటర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయినా సరే ప్రైవేటు ఆపరేటర్లు మాత్రం ఇష్టం వచ్చిన ధరలకు టికెట్లు అమ్ముతున్నారు. రద్దీకి తగ్గట్టుగా అప్పటికప్పుడు రేట్లు ఫిక్స్ చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో రేటు తక్కువగా కనిపిస్తున్నా ఖాళీలు లేవన్నట్టు చూపిస్తున్నారు. సరే నేరుగా ఏదైనా బస్ దొరుకుతుందేమో అని చూస్తే అక్కడ కూడా భారీగా టికెట్ రేట్లు పెంచి అమ్ముతున్నారు. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ప్రయత్నించి విఫలమైన మరికొందరు లాంగ్ డ్రైవ్ లాంటి యాప్ సహాయాన్ని తీసుకుంటున్నారు. అందులో వారం రోజులకు కార్లను బుక్ చేసుకుంటున్నారు. మరికొందరు షేరింగ్ ఫెసిలిటీ ఉందమో అని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఇలా ఏదో రకంగా ఊరుకు చేరిపోవాలని పండగను ఆనందంగా జరుపుకోవాలని చూస్తున్నారు.

================

# వనదేవతల జాతర తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక.

## జాతరకు 251 కోట్ల నిధులు ఖర్చు : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తాడ్వాయి/ములుగు జిల్లా ప్రతినిధి, జనవరి 12 (భారత శక్తి) : సమ్మక్క సారలమ్మ జాతర కేవలం గిరిజనుల పండుగ మాత్రమే కాదు ఈ వేడుక తెలంగాణ గుండె చప్పుడు ఆత్మ గౌరవ ప్రతీక అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆయన మేడారంలో జాతర పనులను మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి జాతర ఏర్పాట్ల పై సమీక్షించి తదుపరి మీడియా తో మాట్లాడారు.



ఆతరువాత అమ్మవారులను దర్శించుకున్నారు. సమ్మక్క సారలమ్మ జాతర విశిష్టతను, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా శాశ్వత నిర్మాణాలతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు జరుగుతున్నాయని తెలిపారు.

ఈ జాతర ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం 251 కోట్లు ఖర్చు చేస్తుందని ఇందులో జాతర నిర్వహణ కోసం 150 కోట్లు శాశ్వతంగా గుడి నిర్మాణ పనులకు గాను 101 కోట్లు విచ్చిస్తున్నట్టు వివరించారు. నిధుల ఖర్చు చేయాల్సిన పనులు అన్ని విషయాలను మేడారంలో సమీక్షించి ఇక్కడికి ఇక్కడే నిర్ణయాలు చేసినట్టు డిప్యూటీ సీఎం మీడియాకు వివరించారు. రెండు రోజుల్లో పనులు పూర్తి కాబోతున్నాయని తెలిపారు. ఇప్పటికీ జాతర పనులు సగటున 85శాతం పూర్తి చేశారు. మిగిలిన పనులు 15వ తేదీ వరకు పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. జాతర సందర్భంగా అవసరమైన నిధులు విడుదల చేశాం, పూర్తి చేసిన పనులకు 24గంటల్లో బిల్లులు మంజూరు చేస్తున్నామని డిప్యూటీ సీఎం అధికారులకు తెలిపారు. గతం లో జాతర నిర్వహణకు 75 కోట్లు, 100 కోట్లు ఖర్చూ చేస్తే తమ ప్రభుత్వం 251 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు.ప్రధానంగా ఆరోగ్య, విద్యుత్, పంచాయతీ శాఖ అధికారులు జాతర పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని వీరితో పాటు యావత్ శాఖల సిబ్బంది అధికారులు జాతర ను సీరియస్ గా తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ, మేడారానికి ఈ రోజు ప్రతి గంటకు సగటున వెయ్యి వాహనాలు చేరుకున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో వాహనాల రాక మరింతగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ రోజు దాదాపు ఐదు లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని వెల్లడించారు. మేడారం జాతర పనులపై తాను అక్కడే ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తానని మంత్రి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, జాతర సమయంలో ప్రజల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. తొక్కిసలాట వంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రౌడ్ కంట్రోల్‌కు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు తమ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు.అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, మేడారం జాతరను కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మేడారం జాతర తెలంగాణ గుండె చప్పుడుగా, ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. జాతరకు సంబంధించిన నిధులు, అవసరమైన సామగ్రి అన్నింటినీ తక్షణమే మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారానికి రానున్న నేపథ్యంలో అక్కడే కేబినెట్ సమావేశం నిర్వహించేలా ప్రణాళిక రూపొందించినట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జాతర పర్యవేక్షణ కోసం రూ.150 కోట్లను విడుదల చేశామని, ఇందులో దేవాలయానికి మాత్రమే రూ.101 కోట్లను వెచ్చించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ మేడారం మహాజాతరను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.మేడారం జాతర పనులపై ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక సమీక్ష.మేడారం మాస్టర్ ప్లాన్‌తో దర్శన సామర్థ్యం పెంపు.ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మేడారం జాతర పనుల పురోగతిపై ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మేడారంలో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర తొలుత జాతర పనుల వివరాలను మంత్రులకు వివరించారు. దాదాపు పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను ఈ నెల 15వ తేదీలోపు పూర్తిచేస్తామని ఆయన వెల్లడించారు. ఆర్‌అండ్‌బీ శాఖకు సంబంధించిన కొన్ని పనులు స్వల్పంగా మిగిలి ఉన్నప్పటికీ, నిత్యం భక్తుల రద్దీ దృష్ట్యా కొంత ఆలస్యం అయినా నిర్ణీత గడువులోగా అన్ని పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.మేడారం మాస్టర్ ప్లాన్‌లో భాగంగా మేడారం ప్రాంతాన్ని పూర్తిగా కోర్ ఏరియా, పెరిఫెరల్ ఏరియాలుగా విభజించినట్లు కలెక్టర్ తెలిపారు. కోర్ ఏరియాలో కేవలం దేవాలయ ప్రాంతం మాత్రమే ఉండేలా రూపకల్పన చేశామని చెప్పారు. గత జాతరలో కోర్ ఏరియా విస్తీర్ణం సుమారు 32 వేల చదరపు అడుగులు ఉండగా, ఈసారి దాన్ని 54 వేల చదరపు అడుగులకు పెంచినట్లు వివరించారు.గతంలో ఒకేసారి సుమారు 3 వేల మంది భక్తులు దర్శనం చేసుకునే అవకాశం ఉండగా, ఈసారి ఒకేసారి 8 వేల మంది భక్తులు దర్శనం చేసుకునేలా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించినట్లు తెలిపారు. మేడారం జాతర లైవ్ కవరేజ్‌కు అనుకూలంగా నాలుగు మీడియా వాచ్ టవర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.గద్దెల ప్రాకారాన్ని గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా రూపొందిస్తూ మొత్తం 8 గేట్లను నిర్మించామని, ప్రాకార గోడలపై ఆదివాసీ జీవనశైలి ప్రతిబింబించేలా ప్రత్యేక శిల్పాలను చెక్కినట్లు కలెక్టర్ సమీక్ష సమావేశంలో వివరించారు. జాతర ఏర్పాట్లన్నీ సంప్రదాయాలకు భంగం కలగకుండా, భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టినట్లు అధికారులు మంత్రులకు వివరించారు.అనంతరం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులతో పనుల పురోగతిని విడివిడిగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్‌అండ్‌బీ శాఖ పనులను నిర్దిష్ట గడువులోగా అన్ని పనులు తప్పనిసరిగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.జాతర క్యూ లైన్లకు సంబంధించిన పనుల పురోగతిని ఈఈ పంచాయతీ రాజ్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రెండు క్యూ లైన్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. ప్రాకారం మరియు క్యూ లైన్ మధ్య సుమారు 12 అడుగుల లోతు వ్యత్యాసం ఉన్న ప్రాంతాలను మట్టితో నింపి ఈ నెల 15లోపు పూర్తి చేస్తామని తెలిపారు. క్యూ లైన్‌ల కోసం మొత్తం 1,086 రైలింగ్ ఫ్యాబ్రికేషన్ సిద్ధంగా ఉన్నట్లు వివరించారు.దేవాలయ పరిసరాల్లో ల్యాండ్‌స్కేపింగ్ పనులపై జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ వివరణ ఇచ్చారు. ఆలయం వెనుక భాగంలో ఒక భాగం పనులు పూర్తయ్యాయని, మరో ప్రాంతంలో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.విద్యుత్ శాఖకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులు మంత్రికి వివరించారు. రెండు సబ్ స్టేషన్ల నుంచి మేడారానికి విద్యుత్ సరఫరా చేస్తున్నామని, షార్ట్ సర్క్యూట్‌లు, విద్యుత్ చోరీలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు.పారిశుద్ధ్య పనులపై డీపీఓ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి, కుంభమేళాను ఉదాహరణగా తీసుకుని అక్కడ అమలు చేసిన ఉత్తమ విధానాలను మేడారంలోనూ అనుసరించాలని ఆదేశించారు. పరిశుభ్రత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని స్పష్టం చేశారు.రవాణా ఏర్పాట్లపై ఆర్టీసీ డీఎం వివరాలు అందజేశారు. జాతర కోసం మొత్తం 3,600 బస్సులను 51 పాయింట్ల నుంచి నడుపుతున్నామని తెలిపారు. గత జాతరలో సుమారు 16 లక్షల మంది భక్తులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించగా, ఈ ఏడాది దాదాపు 20 లక్షల మంది భక్తులు బస్సుల్లో జాతరకు రానున్నట్లు అంచనా వేస్తున్నామని వెల్లడించారు. ప్రజారోగ్యంపై ములుగు జిల్లా డీఎంహెచ్‌వో శాఖ పనులను వివరించారు. గద్దెల సమీపంలోని టీటీడీ కళ్యాణ మండపంలో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశామని, అలాగే 30 పిరిఫెరల్ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదనంగా '108' అంబులెన్స్ 30 అందుబాటులో ఉంచుతున్నామని వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి, 24ఇ7 స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు.పోలీస్ శాఖ ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ సుదీర్ రామ్‌నాథ్ కేకన్ వివరాలు వెల్లడించారు. జాతర విధులకు మొత్తం 13 వేల మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. 480 సీసీ కెమెరాలు, 20 డ్రోన్‌లతో నిఘా ఏర్పాటు చేశామని, నేర నియంత్రణ కోసం పొరుగు జిల్లాల నుంచి ప్రత్యేక బృందాలను కూడా మోహరించినట్లు చెప్పారు. అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకునేలా ముందస్తు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. దేవాలయ లైటింగ్‌కు సంబంధించి, టీటీడీలో పని చేసిన అనుభవం కలిగిన ప్రత్యేక ఏజెన్సీని నియమించినట్లు అధికారులు మంత్రులకు వివరించారు. లైటింగ్ ప్రోటోటైప్‌ను మంత్రులకు ప్రదర్శించగా, లైటింగ్ పూర్తిగా ఆదివాసీ సంస్కృతి ప్రతిబింబించేలా ఉండాలని మంత్రులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ, మేడారానికి ఈ రోజు ప్రతి గంటకు సగటున వెయ్యి వాహనాలు చేరుకున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో వాహనాల రాక మరింతగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ రోజు దాదాపు ఐదు లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని వెల్లడించారు. మేడారం జాతర పనులపై తాను అక్కడే ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తానని మంత్రి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, జాతర సమయంలో ప్రజల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. తొక్కిసలాట వంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రౌడ్ కంట్రోల్‌కు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు తమ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు.అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, మేడారం జాతరను కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మేడారం జాతర తెలంగాణ గుండె చప్పుడుగా, ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. జాతరకు సంబంధించిన నిధులు, అవసరమైన సామగ్రి అన్నింటినీ తక్షణమే మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారానికి రానున్నట్లు వెల్లడించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జాతర పర్యవేక్షణ కోసం రూ.150 కోట్లను విడుదల చేశామని, ఇందులో దేవాలయానికి మాత్రమే రూ.101 కోట్లను వెచ్చించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ మేడారం మహాజాతరను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్ అండ్ బి ఈ ఎన్ సి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అమరావతిని వ్యతిరేకించడం లేదు..

# అవినీతిని ప్రశ్నిస్తున్నాం

హైదరాబాద్, జనవరి 13 భారత్ శక్తి



అమరావతిని జగన్ వ్యతిరేకించలేదని వైసీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. జగన్ ఇల్లు అమరావతిలోనే ఉందన్నారు. పెద్దపెద్ద భవనాలను కడుతూ ప్రజాధనం వృధా చేస్తున్నారనే జగన్ ప్రశ్నించారన్నారు. అమరావతి అనేది కేవలం ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారిందని, అక్కడ చంద్రబాబు నాయుడు తన అనుకూల వర్గాలకు లబ్ధి చేకూర్చేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. జగన్ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పడం లేదన్నారు. జగన్ ఎప్పుడూ రాష్ట్రానికి ద్రోహం చేయలేదని స్పష్టం చేశారు. రాజధాని పేరుతో అక్కడ పెద్ద ఎత్తున భూ కుంభకోణాలు జరిగాయని, అవినీతి చోటు చేసుకున్నప్పుడు దానిని ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అమరావతిని అభివృద్ధి చేస్తామంటున్న కూటమి ప్రభుత్వం, కేవలం గ్రాఫిక్స్‌తోనే కాలక్షేపం చేస్తోందని సజ్జల విమర్శించారు. చంద్రబాబు గతంలో రాజధాని నిర్మాణానికి సంబంధించి చేసిన వాగ్దానాలు ఏవీ నెరవేరలేదని, ఇప్పుడు మళ్ళీ అదే పద్ధతిని కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. పారదర్శకత లేకుండా అక్కడ సాగుతున్న పనులపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని, కేవలం భ్రమలు కల్పించడం ద్వారా ప్రజలను మోసం చేయలేరని ఆయన వ్యాఖ్యానించారు. అమరావతిలో సాగుతున్న అక్రమాలను ప్రశ్నిస్తే అభివృద్ధిని అడ్డుకుంటున్నట్లు చిత్రీకరించడం సరికాదని, బాధ్యత గల ప్రతిపక్షంగా తాము ప్రజా ప్రయోజనాల కోసం నిలబడతామని ఆయన స్పష్టం చేశారు.అమరావతి రాజధానిని వరద ముప్పు ఉన్న ప్రాంతంలో నిర్మిస్తున్నారని జగన్ మోహన్ రెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ విమర్శించారు. కృష్ణా నది గర్భానికి అత్యంత సమీపంలో, లోతట్టు ప్రాంతాల్లో భవనాల నిర్మాణం చేపట్టడం వల్ల భవిష్యత్తులో భారీ వరదలు వస్తే తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా నదీ పరివాహక ప్రాంతంలో నిర్మించిన నివాసాల గురించి ప్రస్తావిస్తూ రాజధాని ప్రాంతంలో ఐదు అడుగుల మేర మట్టిని నింపి భారీ భవనాలు నిర్మించాల్సి రావడం వల్ల నిర్మాణ వ్యయం విపరీతంగా పెరుగుతుందని, ఇది ప్రజా ధనాన్ని వృధా చేయడమేనని జగన్ పేర్కొన్నారు. అమరావతిని సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు గా చంద్రబాబు అభివర్ణించినా, వాస్తవానికి అది ఒక అసాధ్యమైన మోడల్ అని ఆయన విమర్శించారు. కేవలం రియల్ ఎస్టేట్ లబ్ధి కోసమే నదీ గర్భం పక్కన ఉన్న భూములను ఎంచుకున్నారని, భవిష్యత్ తరాల భద్రతను విస్మరించారని ఆయన తన వ్యాఖ్యల్లో స్పష్టం చేశారు.అ

# సంతోషాల సంక్రాంతి పండుగ



అందమైన రంగవల్లులతో లోగిళ్ళు
భోగి మంటల చిటపటలు
సంక్రాంతి పండుగ తెచ్చింది సంబరం
సంతోషాన్ని ఇచ్చేది సంక్రాంతి!!!
అందరినీ ఒక్కటి చేసే పండుగ
రంగు రంగుల గాలిపటాల సోయగాలు
ఆకాశాన్నంటే గాలిపటాల సందడి
మకర సంక్రాంతి మరపురాని రోజులు!!!
కొత్త వెలుగులు నింపే సంక్రాంతి
పిండి వంటలతో పసందైన పండగ
ముగ్గులతో మురిపించే పండుగ
ముచ్చటగా మూడు రోజులు జరుపుకునే పండుగ
బసవన్నల సుందర నాట్యం
పల్లె సీమల పచ్చని పైరులు అందం
గుమ్మాలలో మామిళ్ళ తోరణం
పిండి వంటలతో ఘుమ ఘుమ సంక్రాంతి

రచన :-
దేవులపల్లి రమేశ్
నంగునూర్, సిద్దిపేట జిల్లా
చరవాణి :- 9963701294

# సంగారెడ్డి నియోజకవర్గం లో పూర్తయిన మొదటి రెండు ఇందిరమ్మ ఇళ్లు

## - గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జనవరి 13:



సంగారెడ్డి నియోజకవర్గం లో సదాశివపేట మండలం ఆత్మకూరు,కంబాలపల్లి లో మొదటి రెండు ఇందిరమ్మ ఇళ్లు పూర్తయ్యాయి. టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి గృహ ప్రవేశాలకు హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే కన్న తల్లి వంటిదని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ల పేరుతో ప్రజా ధనం దుర్వినియోగం చేసిందన్నారు. ఒక ఊరి వారికి మరో ఊరిలో డబుల్ బెడ్ రూం కేటాయించిందని, ఎలాంటి సౌకర్యాలు కల్పించక పోవడంతో అవి నిరుపయోగంగా మారాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షలు కేటాయించి ఉన్న ఊరిలోనే ఇంటి కలను సాకారం చేసిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తు దారులకు డబ్బులు వస్తాయో రావో అన్న అనుమానం అక్కర్లేదని ప్రతీ ఒక్కరికీ 5 లక్షల రూపాయలు వస్తాయన్నారు. ఇంకా దరఖాస్తు చేయని వారు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, ఆత్మకూరు సర్పంచ్ నికిత బింబాధర చారి, మాజీ సర్పంచ్ గంగన్న, హౌజింగ్ డీఈ మాధవ రెడ్డి, ఏఈ రేష్మ, కంబాలపల్లి సర్పంచ్ ఇందురి భారతమ్మ బాబు, ఆత్మకూరు ఉప సర్పంచ్ అశోక్ , కంబాలపాల్లి ఉప సర్పంచ్ పార్వతమ్మ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యూసబ్, తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ -నిల్వ ఉంటున్న మురుగునీరు

## -దుర్వాసన, దోమలతో ప్రజలు ఇబ్బందులు

## -అధికారుల తీరుపై మండిపడ్డా అక్షర మహిళ మండలి..

మణుగూరు, జనవరి 13 (భారతశక్తి): మండలపరిధిలోని సమితిసింగారంలో గల రాజీవ్ గాంధీ నగర్, రాధిక స్కూల్ పరిసరాల్లోని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని రేణుక అక్షర మహిళ మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపించింది. రాజీవ్ గాంధీ నగర్ లోని డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మురుగు కాలువల్లో చెత్తాచెదారంతో పేరుకు పోవడంతో మురుగు నీరు ముందుకెళ్లలేక రోడ్డుపై ప్రవహిస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో డ్రైనేజీలు మురుగునీటితో నిండి దుర్వాసన వెదజల్లు తోందని గ్రామస్థులు వాపోతున్నారని అధికారుల తీరుపై మండిపడ్డారు. దీంతో స్థానికులే కాకుండా ఆ రహదారి గుండా వాహన దారులు కూడా ఇబ్బందులు పడుతున్నారని ఆమె అన్నారు. డ్రైనేజీల్లోన మురుగునీరు ఎక్కడిక్కడ నిలిచిపోవడంతో దుర్వాసనతో పాటు దోమలు ఉత్పత్తితో రాత్రివేళల్లో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలిపారన్నారు. దోమల వల్ల విషజ్వరాల బారిన పడుతున్నామని, అయినా గ్రామ సర్పంచ్ గానీ, అధికారులుగానీ ఎవరూ పట్టించుకోవడం లేదని ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లించడం లేదని తెలుపుతున్నారన్నారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి డ్రైనేజీలను శుభ్రం చేయించి మురుగునీరు రోడ్డుమీదకు రాకుండా చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు కోరి శ్యామల, కన్నాపురం వసంత, రెడ్డిబోయిన రేణుక, బాడిష పార్వతి, సౌజన్య డాకూరి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సదర్మాట్ బ్యారేజి ప్రారంభోత్సవానికి పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 13 (భారతశక్తి): రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ నెల 16వ తేదీన (శుక్రవారం) మామడ మండలం పొన్కల్ గ్రామంలో నిర్మించిన సదర్మాట్ బ్యారేజీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతున్నందున, ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. సదర్మాట్ బ్యారేజి ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బ్యారేజి ప్రాంగణం పరిశీలించి, ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. హెలిప్యాడ్ ను పరిశీలించారు. హెలిప్యాడ్ నుండి బ్యారేజి వరకు సరైన రోడ్డు సౌకర్యం ఉండాలన్నారు. అధికారులు, విఐపి లకు అనువైన పార్కింగ్ ను ఏర్పాటు చేయాలని చెప్పారు. త్రాగునీరు, మరుగుదొడ్లు, టెంట్, షామియానా, సరిపడినన్ని కుర్చీలు, తదితర వసతులు కల్పించాలని సూచించారు. అత్యవసర వైద్య బృందం సిద్ధంగా ఉంచాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ, వారికి కేటాయించిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించి, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని పేర్కొన్నారు. సదర్మాట్ బ్యారేజి పరిసర ప్రాంతాల్లో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీసు సిబ్బందికి, భద్రత ఏర్పాట్లపై కీలక సూచనలు చేశారు.

ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, నీటిపారుదల శాఖ అధికారి అనిల్, డిపిఓ శ్రీనివాస్, జిల్లా ఎక్సైజ్ అధికారి ఎం.ఎ రజాక్, అగ్నిమాపక శాఖ అధికారి ప్రభాకర్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సుశీల్ రెడ్డి, వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, పోలీసు శాఖల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 13 (భారత శక్తి):ఈ నెల 16వ తేదీన నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి బహిరంగ సభకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సభా వేదిక, టెంట్, తగిన సంఖ్యలో కుర్చీలు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని సూచించారు. సభకు హాజరయ్యే ప్రజలకు అవసరమైన త్రాగునీటి సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, సభకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ ఏర్పాట్ల పరిశీలనలో అదనపు ఎస్పీ సాయికిరణ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి అరైవ్ అలైవ్--2026' ఉద్యమం ప్రారంభం": జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల.






ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 13 (భారత శక్తి): హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరి ధరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, కేర్‌లెస్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ అస్సలు చేయొద్దని గ్రామస్థులతో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణ భద్రతను కాపాడాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్, రవాణా, ఆరోగ్య శాఖలు సంయుక్తంగా "అరైవ్ అలైవ్ -- 2026" పేరిట ఈరోజు నుండి రాష్ట్ర స్థాయి 10 రోజుల రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి.ఈ కార్యక్రమం లితెలంగాణ డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమంలో భాగంగా, ఈరోజు నిర్మల్ గ్రామీణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రత్నాపూర్ కాండ్లి గ్రామంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ హాజరై గ్రామీణ రోడ్డు భద్రత దినం సందర్భంగా గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు.అంతే కాకుండా నిర్మల్ పట్టణంలోని గెలాక్సీ ఫంక్షన్ హాల్ లో ఆటో డ్రైవర్లకు, ఇంకా మిగతా వాహన దారులకు, ఈ రెండు ప్రదేశాల్లో ప్రజలకు ఈ రోడ్డు భద్రత నియమాల గురించి క్లుప్తంగా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం, సీటుబెల్ట్ ప్రాధాన్యత, ఫస్ట్ ఎయిడ్ వినియోగం, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి కూలంకుషంగా వివరించారు. అంతే కాకుండా ప్రమాద బాధిత కుటుంబాలతో పరస్పర చర్చలు,అవగాహన కల్పించి, రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలు గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తో పాటు నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, టౌన్ ఇన్స్పెక్టర్ నైలు, రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, ఎస్.బి. ఇన్స్పెక్టర్ సమ్మయ్య, రవాణా ఇన్స్పెక్టర్,ఎస్ఐ లు, పోలీసు సిబ్బంది,వైద్యాధికారులు,గ్రామాధికారులు, గ్రామస్థులు, ఆటో డ్రైవర్లు, మిగతా వాహన దారులు,ప్రజలు పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా మధుర నగర్‌లో ముగ్గుల పోటీలు

## – ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జనవరి 13:

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సంగారెడ్డి పట్టణం 33వ వార్డు మధుర నగర్‌లో మాజీ కౌన్సిలర్ మురళీధర్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో పార్టీలకు అతీతంగా అన్ని వార్డుల అభివృద్ధికి నిధులు మంజూరు చేశామని తెలిపారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను రద్దు చేసి, కొత్తగా నిధులు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించడం తమ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.ముగ్గుల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి అనూషకు రూ.5,000, రెండో బహుమతి జ్యోతికి రూ.3,000, మూడో బహుమతి పద్మకు రూ.2,000 అందజేశారు.ఈ సందర్భంగా వార్డులోని పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా రోడ్డు వసతుల కల్పనను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, వార్డు సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ ఛైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, ప్రభాకర్, శ్రవణ్, మొగులయ్య, రాఘవేందర్ రెడ్డి, నాగరాజ్ గౌడ్, మోహన్, ప్రవీణ్, రమణ రెడ్డి, నరసింహ చారి, శ్రీనివాస్ రావు, శంకర్ చారి, గౌరీ, కృష్ణవేణి, పద్మ, మాదవి, శోభా, అక్షయ్, జలందర్, నరేష్, అఖిల్, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు జండర్ శిక్షణా కార్యక్రమం

## శిక్షణ తరగతులు మహిళ సంఘాల అభివృద్ధికి తోడ్పడతాయి

## -సెర్ప్ జెండర్ సలహాదారు జమున



సూర్యాపేట, భారత్ శక్తి జిల్లా ప్రతినిధి, జనవరి 13:

మహిళా సంఘాల అభివృద్ధికి జెండర్ శిక్షణ కార్యక్రమం ఎంతో తోడ్పాటును అందిస్తుందని సెర్ఫ్ జెండర్ సలహాదారు జమున సూచించారు.సూర్యాపేట జిల్లాలోని మండల సమైక్య సూర్యాపేట ఆఫీస్ లో జెండర్ మీద శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి మాట్లాడారు,ఇట్టి కార్యక్రమంలో జెండా రిసోర్స్ సెంటర్ ఏర్పాటు చేసుకుని ఆ సెంటర్లలో గ్రామస్థాయిలో ఉన్నటువంటి, కుటుంబ సమస్యలను గుర్తించి,వాటిని పరిష్కరించాలని,సర్ఫ్ జెండర్ సలహ దారు,జమున చెప్పటం జరిగింది, అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న, గ్రామీణ అభివృద్ధి అధికారి శిరీష మాట్లాడుతూ స్త్రీ పురుషుల మధ్య ఉన్నటువంటి వివక్షతను తొలగించి సమాన హక్కులు పొందేందుకు సోషల్ యాక్షన్ కమిటీలు, పనిచేయాలని సూచించడం జరిగింది, తొలి విడతగా జిల్లాలో తుంగతుర్తి సూర్యాపేట చివ్వెంల హుజూర్నగర్ మండలాలలో జి ఆర్ సి లు పనిచేయడం జరుగుతాయని జమున జమున తెలిపారు.గ్రామస్థాయిలో ప్రతి చిన్న సంఘము నుండి జెండర్ పాయింట్ పర్సన్ లు, గ్రామ సంఘ బంధం ఆధ్వర్యంలో సోషల్ యాక్షన్ కమిటీ లు, మండల స్థాయిలో సోషల్ యాక్షన్ కమిటీ లు మహిళలపై జరిగే హింసను ఎదుర్కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపిడి సురేష్, డిపిఎం బెనర్జీ, ఏపీఎంలు, సీసీలు, జిల్లా సమైక్య ఓబీలు, మండల సమైక్య ఓబీలు, సోషల్ ఆక్షన్ కమిటీ సభ్యులు, మండల సమైక్య అకౌంటెంట్లు పాల్గొనడం జరిగింది.

# సిద్దూర్ గ్రామ అభివృద్ధికి నూతన సర్పంచ్ చర్యలు



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 13 (భారత శక్తి): బైంసా మండలంలోని సిద్దూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మాలేపు దుర్పతి బాయి (సుధాకర్) బాధ్యతలు స్వీకరించిన వెంటనే గ్రామ అభివృద్ధికి విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు, ముఖ్యంగా పారిశుద్ధ్యం మరియు తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు.

గ్రామ శివారులో రహదారుల అభివృద్ధిలో భాగంగా ట్రాక్టర్ ద్వారా బ్లేడ్ కొట్టించి దారులను సరిచేయించారు. దీంతో గ్రామస్తులు, రైతులకు రాకపోకలు సులభంగా మారాయి. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యలుగా పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచే పనులు చేపట్టారు.అదేవిధంగా గ్రామంలోని ప్రధాన వీధులు, అంతర్గత రహదారుల వెంట ఉన్న మురికి కాలువలను శుభ్రం చేసి నీరు సజావుగా పారేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ పనుల వల్ల దోమల బెడద తగ్గి, గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు దోహదం చేస్తుందని గ్రామస్థులు పేర్కొన్నారు.

గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో పాడైపోయిన మంచినీటి బోర్ల రిపేర్లను చేపట్టారు. వేసవికాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాలేపు దుర్పతి బాయి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. సిద్దూర్ గ్రామాన్ని బైంసా మండలానికి ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన తక్కువ సమయంలోనే చేపట్టిన అభివృద్ధి పనులు గ్రామ ప్రజల్లో హర్షం వ్యక్తం చేస్తున్నాయని గ్రామ పెద్దలు తెలిపారు.

# శనకానికి చేప చర్మంతో అరుదైన సర్జరీ

హైదరాబాద్ జనవరి 13 భారత్ శక్తి

ఓ కుక్కకు చేప స్కిన్ తో అరుదైన సర్జరీని వెటర్నరీ డాక్టర్లు విజయవంతంగా పూర్తి చేశారు. స్కిన్ గ్రాఫ్టింగ్ టెక్నిక్ తో కుక్క కాలిన చర్మం స్థానంలో తలాఫియా ఫిష్ స్కిన్ తో రీప్లేస్ చేసి , కుక్కకు కొత్త జీవితాన్ని ఇచ్చారు. 50శాతం కాలిన గాయాలతో తీవ్ర అస్వస్థత గురై బాధపడుతున్న గోల్డీ అనే పెంపుడు కుక్కకు చికిత్సను విజయవంతంగా నిర్వహించడం భారతీయ పశువైద్యంలో ఒక నూతన ఆవిష్కరణ అని వెటర్నరీ డాక్టర్ వెంకట్ అన్నారు. తెలంగాణలో మొదటి శాస్త్ర ప్రయోగం విజయవంతం అవ్వడం పట్ల ఈ చికిత్స కు సంబంధించిన వివరాలను బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ వెంకట్ యాదవ్, డా. షిరీన్ షెరీన్ లు వెల్లడించారు. నగరంలో ఈసీఐఎల్ చెందిన కుక్క సంరక్షకుడు రాఘవ గత ఏడాది అక్టోబర్ లో కాలిన గాయాలతో ఉన్న గోల్డీను తమ హాస్పిటల్ కు తీసుకొచ్చారని తెలిపారు. మూడు నెలల వ్యవధిలో వైద్య పరీక్షల చేసి పెట్ ప్రాణాన్ని కాపాడినట్లు వారు తెలిపారు. వినూత్నంగా అత్యాధునిక పునరుత్పత్తి పద్ధతులను అవలంబించి ప్రాసెస్ చేయబడిన తలాఫియా చేప చర్మాన్ని కుక్క గాయపడిన ప్రాంతాలపై (అంటుకట్టే విధానంతో) అమర్చినట్లు వివరించారు. ఈ చర్య వైద్యాన్ని వేగవంతం చేయడంతోపాటు నొప్పిని తగ్గించి ఇన్ఫెక్షన్ను నివారిస్తుందని పేర్కొన్నారు. తద్వారా సహజ కణజాల పునరుత్పత్తికి దోహదపడుతుందని చెప్పారు.

సహజ కొల్లాజెన్, ఒమేగా కొవ్వు ఆమ్లాలు బయో యాక్టివ్ సమ్మేళనాలతో సమృద్ధిగా ఉన్న ఈ చేప చర్మం తాత్కాలిక చర్మ ప్రత్యామ్నాయంగా పనిచేస్తుందని తెలిపారు. ఇప్పుడు కుక్క పూర్తి ఆరోగ్యంగా ఉందని... చర్మం సహజంగా ఉందన్నారు.

# ప్రెగ్నంట్ జాబ్ అంటూ కొత్త మోసం

పాట్నా, జనవరి 13 భారత్ శక్తి

పిల్లలు కలగని మహిళలను తల్లిని చేస్తే రూ.10 లక్షలు ఇస్తామంటూ ఆన్ లైన్ లో ప్రకటన.. ఆల్ ఇండియా ప్రెగ్నెంట్ జాబ్ పేరుతో కనిపించే ఈ ప్రకటన చూసి బీహార్ లో చాలామంది మోసపోయారు. ఆ ప్రకటనలోని ఫోన్ నెంబర్ కు కాల్ చేసిన వారికి మాయమాటలు చెప్పి భారీ మొత్తంలో దండుకున్నారు ఇద్దరు మోసగాళ్లు. ఇందులో ఒకరు మైనర్ కావడం గమనార్హం. మోసపోయామని తెలిసినా పరువుపోతుందని కొంతమంది మౌనాన్ని ఆశ్రయించగా.. మరికొందరు మాత్రం పోలీసులను ఆశ్రయించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు, నిందితులు ఇద్దరినీ అరెస్టు చేశారు.

మహిళలను ప్రెగ్నెంట్ చేయాలంటూ గాలం..


పిల్లలు కలగక బాధపడుతున్న మహిళలను తల్లులు చేయాలంటూ ఆకర్షణీయమైన మోడళ్ల ఫొటోలతో నిందితులు ఆన్ లైన్ లో ప్రకటనలు గుప్పించారు. ఆల్ ఇండియా ప్రెగ్నెంట్ జాబ్ పేరుతో తాము దేశవ్యాప్తంగా సేవలందిస్తున్నామని, ఏ రాష్ట్రానికి చెందిన వారికైనా తాము 'జాబ్' ఇస్తామని చెప్పారు. ఈ ప్రకటన చూసి ఫోన్ చేసిన వారిని తాము చెప్పిన మహిళను ప్రెగ్నెంట్ చేస్తే రూ.10 లక్షలు ఇస్తామని, ఒకవేళ ఆ ప్రయత్నంలో విఫలమైతే అందులో సగం ఇస్తామని ప్రలోభపెట్టారు.

అయితే, ఇందుకోసం ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, దీనికి కొంత రుసుము చెల్లించాలని చెప్పారు. పని పూర్తయితే పది లక్షలు సొంతమవుతాయని కొందరు.. లక్షల మాటెలా ఉన్నా సుఖం దక్కుతుందని మరికొందరు ఈ మోసగాళ్ల వలకు చిక్కారు. నిందితులు చెప్పినట్లు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించగా.. తర్వాత హోటల్ టారిఫ్ అంటూ మరికొంత చెల్లించాలని అడిగేవారు. ఇలా ఓ ఫీజు చెల్లించాక మరో పేరుతో ఫీజు వసూలు చేసేవారు. మోసపోయామని బాధితులు గుర్తించేదాకా ఈ తంతు ఇలాగే కొనసాగేది.

# చెరువులో అడ్డంగా రోడ్డు...

బద్వేలు జనవరి 13 భారత్ శక్తి

కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం రంగసముద్రం చెరువు సర్వే నెంబర్ 227 లో తారు రోడ్డునుండి అక్రమంగా లింక్ రోడ్డు వేస్తుంటే రెవెన్యూ అధికారులు, తెలుగుగంగ నీటిపారుదలశాఖాధికారులు పట్టించు కోలేదని తెలుగు దేశం పార్టీ నాయకులు ఇండ్ల రామిరెడ్డి మండిపడ్డారు.ఆయన మీడియా సమావేశం లో మాట్లాడుతూ రంగసముద్రం చెరువు ముందే ఆక్రమణదారులు ఆక్రమించి భూములు సాగు చేస్తూ,అడ్డంగా రోడ్లు వేసి రైతుల పొలాలకు సాగు నీళ్ళు అందక ఇబ్బందులు పడుతుంటే మరొక ప్రక్క వైయస్సార్సీపి బడానేతల భూములకు వెళ్లేందుకు ముందే అడ్డంగా వేసిన తారు రోడ్డు నుండి లింక్ రోడ్డు వేశారు.పట్టపగలు బహిరంగంగా లింక్ రోడ్డు వేస్తుంటే రెవెన్యూ,తెలుగుగంగ నీటిపారుదలశాఖాధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తుండ టంతో అక్రమార్కులకు అడ్డాగా మారిపోయిందన్నారు.చెరువుకునీటి సంఘం చైర్మన్ వీర చెంద్రా యుడు ఎంతో శ్రమించి స్ట్రేచ్చింగ్ కొట్టినా వాటిని కూడా దున్నివేసి రోడ్లు వేయడం చూస్తే ఆయన శ్రమ వృదా అయ్యిందన్నారు. ఒకప్రక్క అధికారులు గాని,మరొక ప్రక్క పాలకులు పట్టించుకోక పోవడంతో చెరువును కాపాడటం ఎవరితరం కాదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా వేసిన లింక్ రోడ్లను తొలగించాలని కోరారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం ఎమ్మెల్యే మేఘ రెడ్డి.

వనపర్తి. జనవరి 13 భారత్ శక్తి

నేడు ఇందిరమ్మ రాజ్యంలో సామాన్యులకు అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయి.ఃఖీా పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు.పెబ్బేరు మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల




సమావేశంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనరెడ్డిలు.నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, నేడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్క నిరుపేదకు సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం పెబ్బేరు పట్టణంలోని ఎాఒఎ గార్డెన్స్ లో నిర్వహించిన మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పెబ్బేరు పట్టణంలోని 12 వార్డులకు సంబంధించిన నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయభావుటను ఎగురవేయాలని వారు సూచించారు.చిన్న చిన్న మనస్పర్ధలతో ఎవరికివారు ముందుకెళ్తే నష్టపోతామని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని వారు సూచించారు.పొరపాటున ఎవరైనా గెలిస్తే వారు కుర్చీలో కూర్చొని ఉన్నప్పుడు మనం కిటికీలోంచి చూడాల్సిన పరిస్థితి వస్తుందని దానిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు.పెబ్బేరు మండలం ఆసియా ఖండంలోనే పేరెన్నిక మండలమని కోట్ల రూపాయల ఆదాయం వచ్చే సంత ఉ ందని అలాంటి సంతను కబ్జా చేసేందుకు ప్రయత్నించిన కొందరి ప్రయత్నాలను తిప్పుకొట్టి త్వరలోనే తిప్పికొట్టి కోట్ల రూపాయ విలువచేసే సంతా భూమిని కాపాడుకుందామని వారు అన్నారు.రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో పెబ్బేరు మునిసిపాలిటీలోని 12 వార్డులకు 12 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయకేతనం ఎగురవేశాల అందరు కలిసికట్టుగా పని చేయాలని వారు సూచించారు.కార్యక్రమంలో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి , ధనలక్ష్మి, పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెంకట్రాములుయాదవ్, దయాకర్ రెడ్డి, రాజశేఖర్, సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, సత్యం, పెబ్బేరు మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ తరగతులు మహిళ సంఘాల అభివృద్ధికి తోడ్పడతాయి: సెర్ప్ జెండర్ సలహాదారు జమున



సూర్యాపేట, భారత్ శక్తి జిల్లా ప్రతినిధి, జనవరి 13:

మహిళా సంఘాల అభివృద్ధికి జెండర్ శిక్షణ కార్యక్రమం ఎంతో తోడ్పాటును అందిస్తుందని సెర్ఫ్ జెండర్ సలహాదారు జమున సూచించారు.

సూర్యాపేట జిల్లాలోని మండల సమైక్య సూర్యాపేట ఆఫీస్ లో జెండర్ మీద శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి మాట్లాడారు,ఇట్టి కార్యక్రమంలో జెండా రిసోర్స్ సెంటర్ ఏర్పాటు చేసుకుని ఆ సెంటర్లలో గ్రామస్థాయిలో ఉన్నటువంటి, కుటుంబ సమస్యలను గుర్తించి,వాటిని పరిష్కరించాలని,సర్ఫ్ జెండర్ సలహ దారు,జమున చెప్పటం జరిగింది, అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న, గ్రామీణ అభివృద్ధి అధికారి శిరీష మాట్లాడుతూ స్త్రీ పురుషుల మధ్య ఉన్నటువంటి వివక్షతను తొలగించి సమాన హక్కులు పొందేందుకు సోషల్ యాక్షన్ కమిటీలు, పనిచేయాలని సూచించడం జరిగింది, తొలి విడతగా జిల్లాలో తుంగతుర్తి సూర్యాపేట చివ్వెంల హుజూర్నగర్ మండలాలలో జి ఆర్ సి లు పనిచేయడం జరుగుతాయని జమున జమున తెలిపారు.గ్రామస్థాయిలో ప్రతి చిన్న సంఘము నుండి జెండర్ పాయింట్ పర్సన్ లు, గ్రామ సంఘ బంధం ఆధ్వర్యంలో సోషల్ యాక్షన్ కమిటీ లు, మండల స్థాయిలో సోషల్ యాక్షన్ కమిటీ లు మహిళలపై జరిగే హింసను ఎదుర్కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపిడి సురేష్, డిపిఎం బెనర్జీ, ఏపీఎంలు, సీసీలు, జిల్లా సమైక్య ఓబీలు, మండల సమైక్య ఓబీలు, సోషల్ ఆక్షన్ కమిటీ సభ్యులు, మండల సమైక్య అకౌంటెంట్లు పాల్గొనడం జరిగింది.

# తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా క్రికెట్ సంఘం సభ్యులు



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జనవరి 13:

సంక్రాంతి పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ అధ్యక్షుడు తలాటం హరీష్ ను మంగళవారం సంగారెడ్డి జిల్లా క్రికెట్ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కాకినాడ పట్టణంలో కలిశారు. ఈ సందర్భంగా జిల్లా క్రీకెట్ సంఘం నాయకులు చెన్నంశెట్టి పార్థసారథి, పినిశెట్టి రాంబాబులు, తలాటం హరీష్ ను ఘనంగా సన్మానించి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి సంబరాల్లో పాల్గొనడంపై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో క్రికెట్ కోచ్లు చార్లీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.







## ‘పీఆర్ గేమ్’.. మరో స్థాయికి వెళ్లిపోయింది: తాప్సీ

హిందీ పరిశ్రమలో ప్రతి దానికి డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందని తాప్సీ అన్నారు. ఇండస్ట్రీలో ఒకరిని పడేయాలన్నా.. మరొకరిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలన్నా డబ్బే కీలకమైందని చెప్పారు. తాజా ఇంటర్వ్యూలో ఆమె పీఆర్ వ్యవస్థ గురించి మాట్లాడారు. ‘‘నేను నా సొంత పనులు చేసుకుంటూ బిజీగా ఉన్నాను. కానీ, ఏడాదిన్నర నుంచి ఇండస్ట్రీలో చాలా మార్పులు వచ్చాయి. పీఆర్ గేమ్ వేరే స్థాయికి వెళ్లిందని నేను గ్రహించాను. ఇక్కడ ప్రతి దానికి డబ్బు చెల్లించాలి. మన ప్రతిభను కూడా డబ్బుతోనే ముడి పెడతారు. మీ విజయం వేరొకరి వైఫల్యంపై ఆధారపడి ఉంటుందనేలా కొత్త వెర్షన్‌ను సృష్టించారు. కానీ, నా మనస్తత్వం పూర్తి భిన్నమైనది. మన పనే మన గురించి చెప్పాలని భావిస్తాను. ఇలాంటి వాటికి డబ్బును వెచ్చించను. నా సొంత పనుల కోసం డబ్బును ఉపయోగిస్తాను. నా ప్రయాణాలు, నా కుటుంబం కోసం ఖర్చు చేస్తాను. నన్ను ప్రశంసిస్తూ వ్యాసాలు రాయడానికి, నన్ను పొగడడం కోసం మాత్రమే సోషల్ మీడియా ఖాతాలకు రూ.50వేలు చెల్లించడానికి నా దగ్గర అంత డబ్బు లేదు’’ అని తాప్సీ తెలిపారు. ప్రస్తుతం తాప్సీ.. ‘గాంధారి’తో బిజీగా ఉన్నారు. తల్లీకూతుళ్ల సెంటిమెంట్‌తో ఇది రానుంది. ఇందులో తాప్సీ తల్లిగా కనిపించనున్నారు. నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఇది విడుదల కానుంది.

## ‘నిర్భయ’ ఘటనపై సినిమా.. ఆ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ప్రదర్శన



నిర్భయ అత్యాచార ఘటన నేపథ్యం తో ఓ సినిమా తెరకెక్కింది. ఇజ్రాయెల్ డైరెక్టర్ డాన్ వోల్మన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ‘మర్డర్స్ టూ క్లోజ్, లవ్ టూ ఫార్’ టైటిల్‌తో రూపొందింది. పుణె ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ సినిమాని ఈ నెల 17, 19 తేదీల్లో ప్రదర్శించనున్నారు. భారత్ ఇజ్రాయెల్ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన తొలి చిత్రమిది. ఆ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ‘గ్లోబల్ సినిమా’ విభాగంలో ప్రదర్శించనుండడం విశేషం. 24వ ‘పుణె ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్’ ఈ నెల 15న ప్రారంభం కానుంది. ‘‘2012లో డిసెంబరు 28న జరిగిన ‘దిల్లీ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్’కు నేను హాజరయ్యా. అంతకుముందు.. దిల్లీలో నిర్భయ ఘటన చోటుచేసుకుంది. ఆ తర్వాత మహిళలు చేపట్టిన నిరసనలను నేను ప్రత్యక్షంగా చూశా. అప్పుడే ‘మర్డర్ టూ క్లోజ్, లవ్ టూ ఫార్’ ఐడియా వచ్చింది. అస్సాంకు చెందిన నా స్నేహితురాలు మంజు బోరాతో నా మనసులోని మాట పంచుకున్నా. ఈ సినిమా నిర్మించడంతోపాటు నాతో కలిసి దర్శకత్వం వహించేందుకు ఆమె అంగీకరించారు’’ అని వోల్మన్ తెలిపారు. సిద్ధార్థ్ నిపోన్ గోస్వామి, షామిన్ మన్నన్, సీమా బివాస్ తదితరులు ఈ సినిమాలో నటించారు. ‘ది డ్రీమర్’, ‘మై మైఖేల్’, ‘బెన్స్ బయోగ్రఫీ’, ‘వ్యాలీ ఆఫ్ స్ట్రెంగ్త్’ తదితర చిత్రాలను తెరకెక్కించిన వోల్మన్.. ఇక్కడ ఎన్నో ఫిల్మ్‌ఫెస్టివల్స్‌కు జ్యూరీ సభ్యుడిగా వ్యవహరించారు.

# సినిమా

## చిక్కుల్లో టాక్సిక్

### ఇంటిమేట్ సీన్స్‌పై సెన్సార్ బోర్డుకు మహిళా కమిషన్ లేఖ



కన్నడ రాక్ స్టార్ యశ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న టాక్సిక్ మూవీ చిక్కుల్లో పడింది. ఇటీవల విడుదలైన టీజర్ పై వివాదం చెలరేగింది. హీరో, ఓ యువతి మధ్య కారులో ఉండే ఇంటిమేట్ సీన్స్‌పై విమర్శలొస్తున్నాయి. దీనిపై కర్ణాటకలోని ఆమ్ ఆద్మీ పార్టీ ఆ రాష్ట్ర మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేసింది. ఇందులోని అశ్లీలత మహిళలు, పిల్లలపై ప్రభావం చూపుతాయని, నిర్మాత, డైరెక్టర్ పై చర్యలు తీసుకోవాలన్నారు. కాగా ఇలాంటి విమర్శలను చూసి ‘చిల్’ అవుతున్నానని డైరెక్టర్ గీతూ మోహన్ దాస్ సెటైర్లు వేసింది. అయితే తాజాగా ‘టాక్సిక్’ లో అశ్లీల సీన్లపై కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్ అభ్యంతరం వ్యక్తం చేసింది. చర్యలు తీసుకోవాలంటూ సెన్సార్ బోర్డుకు లేఖ రాసింది. వెంటనే టీజర్‌ను తొలగించాలని డిమాండ్ చేసింది. ఇంటిమేట్ సీన్లు మరీ బోల్డ్‌గా ఉన్నాయని లేఖలో పేర్కొంది. కాగా, ‘కేజీఎఫ్’ తర్వాత యశ్ నటిస్తోన్న సినిమా టాక్సిక్. ఇందులో కియారా అద్వానీ, హ్యూమా ఖురేషీ, నయనతార, తారా సుతారియా, రుక్మిణి వసంత్ హీరోయిన్లుగా నటించారు.

## అతడే నా రాజు



టాలీవుడ్ బ్యూటీ మీనాక్షి చౌదరి ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉంది. గతేడాది సంక్రాంతికి ‘సంక్రాంతికి వస్తున్నాం’ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఈ అమ్మడు.. ఇప్పుడు ‘అనగనగా ఒక రాజు’తో మరోసారి సంక్రాంతి కానుకగా రేపు ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా జరిగిన ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మీనాక్షి తన పెండ్లి, కాబోయే భర్త గురించి చేసిన కామెంట్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. నాకు కాబోయే వాడు నటుడు, డాక్టర్ లేదా మిస్టర్ ఇండియా అస్సలు అవ్వకూడదు. నేను ఇప్పటికే ఆ మూడు రంగాల్లో ఉన్నాను. ఇంట్లో మరో వ్యక్తి అవసరం లేదు. నా భర్తకు 100 ఎకరాల రాజ్మా పొలాలు ఉండాలి. ఇంటి పనులైన వంట చేయడం, బట్టలు ఉతకడం, ఐరన్ చేయడం వంటివి కూడా తెలిసి ఉండాలి. అబ్బాయికి గతంలో 3.5 బ్రేకప్స్ ఉన్నా పర్లేదు. పొడవుగా ఉంటూ రోజుకు మూడుసార్లు గిఫ్ట్స్ ఇచ్చేవాడే నా ‘రాజు’ అంటూ చెప్పుకొచ్చింది. ఇక శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ పై నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మాణంలో మారి దర్శకత్వంలో ‘అనగనగా ఒక రాజు’ సినిమా తెరకెక్కింది.

## బాక్సాఫీస్ బద్దలు




మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చి సందడి చేసిన సినిమా ‘మన శంకరవరప్రసాద్ గారు’. ఈనెల 12న విడుదలైన ఈ సినిమాకు అన్ని వైపుల నుంచి పాజిటివ్ టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా వింటేజీ లుక్‌లో చిరు కామెడీ టైమింగ్, యాక్షన్ సీక్వెన్స్‌లు మెగా ఫ్యాన్స్‌ను ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక ప్రీమియర్స్ నుంచే ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు హిట్ టాక్ రావడంతో ఫస్ట్ డే కలెక్షన్స్ పై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. తాజాగా ఆ వివరాలను నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ప్రీమియర్స్‌తో కలిపి ఫస్ట్ డే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.84 కోట్లు వసూలుచేసినట్లు షైన్ స్క్రీన్స్ ప్రకటించింది. ‘మన శంకరవరప్రసాద్ గారు’ బాక్సాఫీస్ బద్దలు కొట్టేశారంటూ పోస్టర్‌ను పంచుకుంది. చిరంజీవికి జోడీకి నయనతార నటించిన ఈ మూవీలో వెంకటేశ్ అతిథి పాత్రలో సందడి చేశాడు. దాదాపు 20 నిమిషాల పాటు సాగే చిరు, వెంకీ కాంబినేషన్ సీన్స్, ముఖ్యంగా క్లైమాక్స్ డ్యాన్స్ నెంబర్ సినిమాకే హైలైట్‌గా నిలిచింది. ఈ క్రమంలో మెగా కోడలు ఉపాసన కొణిదెల తన మామయ్య సినిమాపై సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర పోస్ట్ చేసింది. ‘ఇది మెగా సంక్రాంతి.. కంగ్రాట్స్ మామయ్య’ అంటూ ట్విట్టర్‌లో పోస్ట్ పెట్టారు. ఈ చిత్రానికి చిరు కుమార్తె సుస్మిత కొణిదెల ఒక నిర్మాతగా వ్యవహరించగా.. భీమ్స్ మ్యూజిక్‌అందించాడు.

## ఈ కాంబినేషన్ చూస్తుంటే త్రివేణి సంగమంలా ఉంది



### : మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్

హైదరాబాద్: ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమకు ఎప్పుడూ రుణపడి ఉంటానని సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో అన్నారు. చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన చిత్రం ‘మన శంకరవరప్రసాద్‌గారు’. తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. మంగళవారం ‘మెగా బ్లాక్‌బస్టర్ థ్యాంక్యూ మీట్’ను నిర్వహించారు. ఈ సందర్భంగా భీమ్స్ సిసిరోలియో మాట్లాడారు. ‘‘చిన్నప్పుడు ‘నీ వల్ల ఏంటి ఉపయోగం’ అని నాన్న తిడుతూ ఉండేవారు. నాన్నా.. ఇప్పుడు నా ముందు అనిల్‌గారు.. నా వెనుక చిరంజీవిగారు ఉన్నారు. చాలా మంది చాలా రకాలుగా చెప్పినా భీమ్స్ ఉంటే బాగుంటుందని నమ్మి నాకు అవకాశం ఇచ్చారు. నా కష్టానికి మీరు చూపించిన ప్రేమ, ఇష్టానికి రుణపడి ఉంటాను. ఈ సినిమా మొదలైన దగ్గరి నుంచి నా మనసులో ఒక్కటే అనిపిస్తోంది. ఒక సాధారణ కానిస్టేబుల్ కొడుకు మెగాస్టార్ అయ్యాడు. ఒక ఆర్టీసీ బస్సు డ్రైవర్ కొడుకు గొప్ప దర్శకుడు అయ్యాడు. ఒక సాధారణ రైతు కొడుకునైన నేను వాళ్లతో కలిసి పనిచేశాను. కర్షకుడు, కార్మికుడు, రక్షకుడు.. ఇలా ముగ్గురు కలిసిన త్రివేణి సంగమంలా అనిపిస్తోంది మా కాంబినేషన్. మారుమూల పల్లెల్లో పుట్టి ఇంత వరకూ నేను చేసిన ప్రయాణం.. మీరు చూపిన ప్రేమకు’ ధన్యవాదాలు. నేను ఈ రోజు మీ ముందు నిలబడి ఉన్నానంటే అందుకు కారణం నా స్నేహితుడు మాల్య’’ అని భీమ్స్ అన్నారు. అనంతరం రచయిత అజ్జు మాట్లాడుతూ.. ‘‘తెలుగువారి ఇంట్లో వెంకటేశ్వరస్వామి ఫొటో, చిరంజీవి పాట లేకుండా ఉండదు. ఆయన సినిమాకు డైలాగ్స్ రాయడమంటే, ‘శివునికి అభిషేకం చేయిస్తే, స్నానం చేయించినట్టు కాదు. మనం ధన్యమైనట్టు’. చిన్నప్పుడు ఏదైనా పనిచేస్తే ‘నువ్వేమైనా చిరంజీవివా’ అనే వారు. మేమందరం ఆయనలా ఫీల్ అయ్యాము కాబట్టే ఇక్కడి వరకూ వచ్చాం. ఆషాఢం ఆఫర్లు ఉంటే భార్యలు, తమ భర్తని షాపింగ్‌కు తీసుకెళ్లమంటారో లేదో తెలియదు కానీ, సంక్రాంతికి అనిల్ రావిపూడి మూవీ వస్తే మాత్రం ‘వెళ్దాం.. వెళ్దాం’ అంటారు. ‘చిరంజీవిగారి కెరీర్‌లో అతిపెద్ద ఎంటర్‌టైనర్ ఇవ్వబోతున్నాం’ అని అనిల్ రావిపూడి మాతో చెప్పి, పనిచేయించారు.

# ప్రజా సమస్యలు తీర్చడమే నా బాధ్యత

* **డబ్బు కాదు...సేవే నా రాజకీయ బలం ఎత్తరి మారయ్య..**
* **బీసీ బిడ్డల గొంతుగా మారిన నాయకత్వం..**
* **వడ్డెర కార్మికుల భూమి హక్కుల కోసం దశాబ్దాల పోరాటం..**
* **కరోనా కాలంలో సేవల ద్వారా గుర్తింపు పొందిన మారయ్య..**
* **తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత బహిరంగ మద్దతు..**
* **బీసీ హక్కుల కోసం కవితతో కలిసి ఉద్యమం..**
* **2029లో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ సీటే లక్ష్యం..**
* **డబ్బు బలం గెలుస్తుందా...ప్రజల నమ్మకం గెలుస్తుందా? తుది తీర్పు 2029లో..**

హైదరాబాద్, జనవరి 13 (భారత శక్తి): శతాబ్దాలుగా బడుగు, బలహీన వర్గాల జీవితాలు ఒక్కటే ప్రశ్నతో ముందుకు సాగుతున్నాయి.. పని చేస్తున్నాం..కానీ మా హక్కులు ఎక్కడ? నగరాల్ని నిర్మించే చేతులు, రోడ్లపై చెమట జార్చే శరీరాలు, క్వారీల్లో ప్రాణాలు పణంగా పెట్టే బీసీ కార్మికుల జీవితాలు రాజకీయ అజెండాలో మాత్రం ఎప్పుడూ చివరి పేజీల్లోనే మిగిలాయి. ఓటు బ్యాంకుగా మాత్రమే గుర్తింపు..నేతలుగా మాత్రం అరుదైన అవకాశం. అలాంటి వ్యవస్థలోనే, డబ్బు లేకపోయినా పోరాటం ఉంటుందని ధైర్యంగా చెప్పే స్వరం ఒక్కసారిగా వినిపిస్తోంది. హైదరాబాద్ నగర రాజకీయాల్లో ఓ సాధారణ వాస్తవం ఉంది.. డబ్బు ఉన్నవాడే నాయకుడు. బలం ఉన్నవాడే అభ్యర్థి..ప్రజల సేవ చేసేవాడు కేవలం కార్యకర్త.. ఈ సమీకరణాన్ని ప్రశ్నించే ధైర్యం చాలా మందికి లేదు.కానీ ఈ నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ, డబ్బు కాదు, సేవే నా రాజకీయ బలం అంటూ బీసీ బిడ్డగా ముందుకు వస్తున్న వ్యక్తి ఎత్తరి మారయ్య..నగరాన్ని మోసే బడుగు, బలహీన వర్గాల జీవితాల నుంచి పుట్టిన ఈ రాజకీయ స్వరం, ఇప్పుడు కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కేంద్రంగా పెద్ద చర్చకు దారి తీస్తోంది.

* **బీసీ బిడ్డల గొంతుగా ఎదిగిన ఉద్యమ నేత..**

జగద్గిరిగుట్టకు చెందిన వడ్డెర సామాజిక వర్గ నాయకుడైన ఎత్తరి మారయ్య, మూడు దశాబ్దాలుగా రాజకీయ పదవుల కోసం కాదు.. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటమే తన జీవిత లక్ష్యంగా కొనసాగిస్తున్నారు..

* క్వారీ కార్మికుల భూమి హక్కుల కోసం దీర్ఘకాల ఉద్యమం
* కార్మిక ప్రమాదాల్లో మృతి చెందిన కుటుంబాలకు న్యాయం
* బస్తీల్లో మౌలిక వసతుల కోసం నిరంతర పోరాటాలు
* మహిళా సంఘాల పునరుద్ధరణ, స్వయం ఉపాధి చైతన్యం,..




ఇవన్నీ మారయ్య రాజకీయానికి ముందే మొదలైన సామాజిక సేవా రాజకీయాలు.. ప్రచారం లేకుండా చేసిన సేవలే అసలైన గుర్తింపు..

కరోనా వంటి సంక్షోభ కాలంలో, పత్రికల్లో ఫోటోలు కాదు, సోషల్ మీడియాలో పోస్టులు కాదు, ఆకలితో ఉన్న కుటుంబాలకు సహాయం, ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు నష్టపరిహారం,ఇవే మారయ్యకు సేవా ముద్రగా నిలిచాయి. ఈ సేవలే ఆయనను ప్రజల మధ్య నిలబెట్టాయి.. ప్రజల మనసుల్లోనే నాయకుడిగా గుర్తింపు తెచ్చాయి..

* **బీసీ ఉద్యమానికి బలం... కవిత, తెలంగాణ జాగృతి మద్దతు..**

ఇటీవల బీసీ ఉద్యమంలో చురుకుగా పనిచేస్తున్న ఎత్తరి మారయ్యకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బహిరంగంగా మద్దతుగా ఉంటానని ప్రకటించడం, ఈ పోరాటానికి కొత్త ఊపిరి పోసింది.. తెలంగాణ జాగృతి వేదికలపై కవితతో కలిసి బీసీ బిడ్డల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని మారయ్య స్పష్టం చేశారు.ఇది వ్యక్తిగత రాజకీయ మద్దత్తు కంటే, ఒక సామాజిక వర్గ పోరాటానికి లభించిన రాజకీయ గుర్తింపుగా విశ్లేషకులు చెబుతున్నారు..

* **2029 లక్ష్యం... కుత్బుల్లాపూర్ అసెంబ్లీ**

డబ్బుతో టికెట్లు కొనుగోలు చేసే రాజకీయాలకు భిన్నంగా...ప్రజల నమ్మకమే పెట్టుబడిగా పెట్టుకుని 2029లో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నుంచి పోటీ చేయడమే లక్ష్యంగా మారయ్య అడుగులు వేస్తున్నారు.. నా దగ్గర కోట్లు లేవు,కానీ నా వెంట ప్రజలున్నారనే ధైర్యమే ఆయన రాజకీయ ప్రయాణానికి ఇంధనం.. డబ్బుతో రాజకీయాలు కొనుగోలు చేసే కాలంలో, సేవతో రాజకీయాలు చేయాలని కలలు కనే నాయకత్వం అరుదు.. బడుగు బలహీన వర్గాల జీవితాల నుంచి పుట్టిన ఈ స్వరం,బీసీ రాజకీయాలకు కొత్త అర్థం, చెబుతుందా...ఎత్తరి మారయ్య రాజకీయ ప్రయాణం ఒక వ్యక్తి పోటీ కాదు, ఒక సామాజిక వర్గ ఆశల ప్రతిబింబం. డబ్బు బలం గెలుస్తుందా.? ప్రజల నమ్మకం గెలుస్తుందా.? ఈ పోరాటానికి తుది తీర్పు 2029లో కుత్బుల్లాపూర్ నుంచే రానుంది.. ఆ తీర్పు ఒక నాయకుడిని కాదు, ఒక రాజకీయ దిశను నిర్ణయించనుంది...



## పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, జనవరి 13 (భారతశక్తి): మున్సిపాలిటీ పరిధిలోని చిన్నరాయిగూడెం, కమలాపురం ఏరియాలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంఖుస్థాపనలు చేశారు. చిన్నరాయిగూడెంలోని చింతలకుంట అలుగు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు రూ.67 లక్షలు, కమలాపురం ఏరియాలో రూ.20 లక్షల అంచనా వ్యయంతో సైడ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పాయం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ బ్రిడ్జి వర్షాకాలంలో వాగు ఉధృతంగా పొంగిపొర్లినా రవాణాకు ఎలాంటి ఆటంకం లేకుండా గ్రామ ప్రజలకు శాశ్వత పరిష్కారంగా లభించిందన్నారు. వర్షాకాలంలో గ్రామస్తులు, రైతులు ఎదుర్కొంటున్న, రాకపోకల ఇబ్బందులను శాశ్వతంగా తొలగించడమే లక్ష్యం సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని రూ.67 లక్షలతో ఈ హై లెవెల్ బ్రిడ్జి పనులు ప్రారంభించామని తెలిపారు. ఈ బ్రిడ్జి పూర్తయితే రైతులకు విద్యార్థులకు గ్రామ ప్రజలకు భారీ ఊరట కలుగుతుందని స్పష్టం చేశారు. మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఈ పనులు కీలకంగా మారనున్నాయన్నారు. గ్రామాల అభివృద్ధిలో రాజీ పడేది లేదన్నారు. మౌలిక సదుపాయాలే లక్ష్యంగా మా పాలన సాగుతుందన్నారు. పెండింగ్ పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ రామారావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివ సైదులు, కూచిపూడి బాబు, రహీం పాషా, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) జనవరి 13:**

మంగళవారం టీఎన్జీవోస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు 2026 పురస్కరించుకుని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకటరెడ్డి అధ్యక్షతన కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము ప్రాంగణంలో అన్ని శాఖల మహిళా ఉద్యోగులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించబడినవి. ఇట్టి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్ మధుమోహన్ ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. ఇట్టి టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు 2026 కార్యక్రమంలో భాగంగా మహిళా ఉద్యోగులు వేసిన ముగ్గులకు గాను మొదటి బహుమతి శాంభవి, శాంతి విద్యా శాఖ వారికి, ద్వితీయ బహుమతినీ రోజా రాణి రవళి రెవెన్యూ శాఖ అదేవిధంగా గౌతమి అరుణ మత్స్యశాఖ వారు గెలుచుకోవడం జరిగినది. అదేవిధంగా తృతీయ బహుమతిని ప్రియాంక పద్మ గార్లు ఆడిట్, చీఫ్ ప్లానింగ్ శాఖ పొందడం జరిగింది. టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు 2026 కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ఉద్యోగుల ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతి ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం ఆనందదాయకమని అదేవిధంగా మహిళా ఉద్యోగులు అన్ని రంగాల్లో ముందు ఉండి జిల్లా కార్యాలయాల్లో వారి పనులను సంతృప్తికరంగా నిర్వహించుకుని జిల్లాకు మంచి పేరును తీసుకురావాలని కోరడం జరిగినది. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ఉద్యోగులకు అభినందించి జిల్లా ఉద్యోగులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ మాట్లాడుతూ, టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలు నిర్వహించడం ఒక మంచి సాంప్రదాయమని, ముగ్గుల పోటీలలో పాల్గొన్నటువంటి ఉద్యోగులకు అదేవిధంగా జిల్లా ఉద్యోగులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి, కార్యదర్శి ముల్క నాగరాజు, కోశాధికారి ఎం. దేవరాజు, ఉపాధ్యక్షులు రాజ్యలక్ష్మి ఎంసీ పోచయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ కుమార్, కల్చరల్ సెక్రటరీ రాజ్ కుమార్, ఈసీ నెంబర్లు సాయినాథ్,



లక్ష్మణ్, దత్తాద్రి, అర్బన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, సృజన్, జిల్లా క్లాస్ ఫోర్ సంగం కార్యదర్శి మక్బూల్, వారి కార్యవర్గ సభ్యులు, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయము మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి సెంటర్లు పిల్లల అభివృద్ధికి దోహదపడతాయి

**: డి.డబ్ల్యు.ఓ తుల రవి**

ములుగు జిల్లా ప్రతినిధి, జనవరి 13(భారత శక్తి): అంగన్వాడి కేంద్రాలకు వెళ్లే పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతున్నాయని జిల్లా సంక్షేమ శాఖ అధికారి తులా రవి అన్నారు. ములుగు ప్రాజెక్టు పరిధి మల్లంపల్లి హెక్టార్లలో బండారుపల్లి అంగన్వాడి సెంటర్ లో ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పిల్లలకు ప్రీస్కూల్ మెటీరియల్ ను జిల్లా సంక్షేమ అధికారి తుల రవి, సిడిపిఓ శిరీష, సూపర్వైజర్స్ కమరున్నిస, రమాదేవి, సరస్వతి లతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం డి డబ్ల్యు ఓ మాట్లాడుతూ పిల్లలను అంగన్వాడి స్కూలుకు పంపిస్తే అన్ని రకాల అభివృద్ధి జరుగుతాయని, పిల్లల భాష, మానసిక అభివృద్ధి వంటివి అంగన్వాడి టీచర్లు అన్ని విధాలుగా నేర్పిస్తారని అన్నారు. సిడిపిఓ శిరీష మాట్లాడుతూ పి అండ్ జి ప్రథం ఫౌండేషన్ మాస్టర్ ట్రైనర్ నాగేశ్వరరావు వారి విలువైన ప్లే మెటీరియల్స్ పిల్లల అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. పిల్లలలో శారీరక అభివృద్ధి జరగాలంటే ఎక్కువ ఆటలు నేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ప్రథం మాస్టర్ ట్రేనర్స్ డి నాగేశ్వరరావు, రాజేశ్వరి, తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు సమైక్యతకు చిహ్నం...

* **29 వ వార్డులో ఉత్సహాంగా ముగిసిన క్రీడలు**
* **సూర్ణపు సావిత్రమ్మ స్ఫూర్తితో సంక్రాంతి సంబరాలు**
* **గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు బహుకరణ**
* **మాజీ జాతీయ కోకో క్రీడాకారుడు, మా అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రమ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 13 (భారత శక్తి): కులమత ప్రాంతీలకతీతంగా నిర్వహించే క్రీడా పోటీలు సమైక్యతకు చిహ్నంగా నిలుస్తాయని, గెలుపు ఓటమిలు సహజమని మాజీ జాతీయ కోకో క్రీడాకారుడు, మా అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రమ్ అన్నారు. 29వ వార్డులో దివంగత ఐద్వా పట్టణ నాయకురాలు సుర్ణపు సావిత్రమ్మ స్మారకార్ధంగా, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సంక్రాంతి క్రీడోత్సవాలు రెండు రోజులు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో 14 సంవత్సరాలలోపు బాలురకు కబడ్డీ, మహిళలకు కబడ్డీ, ముగులు, మ్యూజికల్ చైర్, తాడు ఆట పోటీలు నిర్వహించారు. మొదటి రోజు ఆటలు సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ప్రారంభించగా చివరి రోజు ఆటకు మా అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రమ్ టాస్ వేశారు. చివరి రోజు సోమవారం దైద సురేందర్ అధ్యక్షతన జరిగిన క్రీడల ముగింపు వేడుకలో పాల్గొని ఆయన మాట్లాడుతూ... పట్టణం నుండి గుమ్మనూరు ప్రాంతంలో గత 30 ఏళ్లుగా పండుగల సందర్భంగా పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా రావడం అభినందనీయ మని అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళామణులు రంగురంగుల ముగ్గులతో రంగవల్లులు అలంకరించడం ఈ ప్రాంత ప్రత్యేకత అన్నారు. కబడ్డీ పోటీలలో 14 సంవత్సరాల బాలురు అత్యంత ప్రతిభ చూపారని అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలకు మహిళల నుండి విశేష స్పందన వచ్చిందని పేర్కొన్నారు. మహిళలు కూడా కబడ్డీ, తాడు ఆట, మ్యూజికల్ చైర్ లాంటి క్రీడా పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభను ఉత్సాహంగా చూపరని అన్నారు. ఆటలు అంతరించి పోతున్న తరుణంలో క్రీడలలో ప్రతిభ కనపరిచి ఆటలను బ్రతికించడం అభినందనీయమని అన్నారు. కన్న తల్లి జ్ఞాపకార్ధకంగా కూతుళ్లు స్వప్న, స్వరాజ్యం, కుమారుడు శ్రావణ్ లు ముందుకు వచ్చి ఇలాంటి క్రీడలు నిర్వహించడం పట్ల కుటుంబ సభ్యులని అభినందించారు. సావిత్రమ్మ భర్త, సిపిఎం నాయకులు సూర్ణపు సోమయ్య మాట్లాడుతూ...నా జీవిత భాగస్వామి జ్ఞాపకర్ధకంగా నిరంతరం క్రీడలు ప్రోత్సాహం చేస్తూ ఉంటామని పేర్కొన్నారు.

* **బహుమతులు ప్రధానం**

14 సంవత్సరాలలో బాలుర కబడ్డీ పోటీలలో 14 టీమ్ లు పాల్గొనగా గుమ్మనూర్ సి బాలురు మొదటి బహుమతి, జయ్యారం మెగ్య తండా బాలురకు రెండో బహుమతి,మూడో బహుమతి గుమ్ముడూర్ బి టీమ్, కబడ్డీ మహిళలు మొదటి బహుమతి సూర్ణపు దివ్య, గుమ్మడి సరిత, సూర్ణపు శైలజ, కందుకూరి రాజ్యలక్ష్మి, మధులిక, నీరుడు జానవి, కునపూరి శ్రీకళ, రెండో బహుమతి వెన్నమల్ల శ్రావణి, మంద సంధ్య, శిరీష, అనూష, శైలజ, వసంత, వాని, శ్రావణి లకు అందజేశారు. తాడు ఆటలో రమ్య,శ్రావణి,సంధ్య,వాణి, రజిత పావని,రేణుక, శైలజ, మ్యూజికల్ చైర్ ఆటలో మొదటి కందుకూరి రాజ్యలక్ష్మి, ద్వితీయ కందుకూరి లోహిత, తృతీయ గుమ్మడి సరిత, ముగ్గుల పోటీలలో మొదటి కునపూరి శ్రీకళ, ద్వితీయ కాడెబోయిన భవాని, తృతీయ దుస్స వర్షిత, కన్సోలేషన్ బహుమతులు జానవి, మధులిక, వైష్ణవి, ప్రియాంక, శైలజ, కావ్య శ్రావణి లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బ్యాట్మెంటన్ క్రీడాకారుడు రవి, న్యాయవాది దర్శనం రామకృష్ణ, పోస్టల్ ఉద్యోగి రామచందర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, సూర్ణపు ముత్తయ్య, నీరుడు జంపయ్య, సూర్ణపు స్వప్న, స్వరాజ్యం, శ్రావణ్, కిరణ్, అక్కి ప్రశాంత్, కోచ్ జ్యోతి, శివ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం సందర్శించిన టీఎస్ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 13 (భారతశక్తి): తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ, హైదరాబాద్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి మరియు సంస్థ మేనేజర్ ఎ. విజయశ్రీ 12.01.2026 తేదీన నిర్మల్ జిల్లా, చించోలి (బి), సారంగపూర్ మండలంలో ఉన్న దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం (మహిళా ప్రాంగణం) ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాంగణం మరియు హాస్టల్‌ను పరిశీలించి, అక్కడ వివిధ శిక్షణలు పొందుతున్న శిక్షణార్థులతో వారు సంభాషించారు. ముఖ్యంగా MPHW (F) శిక్షణ పొందుతున్న వారికి యూనిఫాంలను పంపిణీ చేసి, సేవా దృక్పథంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అలాగే టైలరింగ్, కంప్యూటర్, బ్యూటీషియన్ వంటి శిక్షణలను విజయవంతంగా పూర్తిచేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణ అనంతరం స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని వారికి సూచనలు చేశారు. ప్రాంగణాల్లో మహిళలకు మరింత ప్రయోజనకరంగా వినూత్నమైన శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించాల్సిన అవసరాన్ని గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని చైర్‌పర్సన్ తెలిపారు. అలాగే ప్రాంగణాల్లో నిర్వహిస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాల సమాచారాన్ని సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ ఎ. విజయలక్ష్మి, ప్రాంగణ సిబ్బంది, శిక్షణార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అనేది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత : ఏసిపి కృష్ణయ్య

ఎల్బీనగర్,జనవరి 13 (భారత శక్తి): రోడ్డు భద్రత అనేది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత దినోత్సవాల్లో భాగంగా మల్కాజ్గిరి కమిషనరేట్ పరిధిలోని సరూర్నగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ పేరుతో సరూర్నగర్ డివిజన్లోని శ్రీ వెంకటేశ్వర కాలనీ రోడ్ నెంబర్ మూడులో గల కమ్యూనిటీ హాల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాల బారిన పడకుండా మనల్ని మన కుటుంబాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. మనిషి ప్రాణం చాలా విలువైందని అన్నారు. బైక్ నడిపేటప్పుడు హెల్మెట్, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పకుండా పెట్టుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదని తద్వారా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. ఎవరైనా ప్రమాదానికి గురైనప్పుడు ఆ ఇన్సిడెంట్ ని వీడియోలు, ఫోటోలు తీస్తూ కూర్చోకుండా క్షతగాత్రుని దగ్గరలోని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయాలని, అలా గోల్డెన్ అవర్ లో ఆసుపత్రిలో చేర్చిన వారికి ప్రభుత్వం బహుమానం ఇస్తున్నదని ఏసీపీ కృష్ణయ్య సూచించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అధికారులు, రవాణా




శాఖ అధికారులు, ఆర్థోపెడిక్ వైద్యులు ప్రజలకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. అనంతరం సరూర్నగర్ పోలీస్ స్టేషన్ సీఐ సైదిరెడ్డి అందరితో ట్రాఫిక్ రూల్స్ పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. సీఐ సైదిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సరూర్నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, ఎల్బీనగర్ ట్రాఫిక్ సీఐలు వెంకటేశ్వర్లు,మల్లారెడ్డి,ఎంవిఐ షేక్ మున్నీ, ఎస్సైలు మారయ్య, మహేందర్, లక్ష్మణ్, శిరీష,పోలీస్ సిబ్బంది, కాలనీ అధ్యక్షుడు గందు ధనంరెడ్డి, సెక్రటరీ కనకారావు, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సరూర్నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తిరుప్పావై ప్రవచనాలు

ఎల్బీనగర్,జనవరి 13 (భారత శక్తి): ధనుర్మాస ఉత్సవములలో భాగంగా సరూర్నగర్ డివిజన్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో డిసెంబర్ 17వ తేదీ నుండి జనవరి 14వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం శ్రీమాన్ ఎస్పివి నరసింహాచార్యులు తో శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానములు, అల్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు వారి సౌజన్యంతో తిరుప్పావై ప్రవచనములు నిర్వహిస్తున్నారు. ఈ ప్రవచన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు.

# వెటర్నరీ అధికారులతో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి భేటీ

ఎల్బీనగర్, జనవరి 13 (భారత శక్తి): ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సహారా ఎస్టేట్స్ కాలనీవాసులతో, వీరన్నగుట్ట బస్తీ వాసులతో జరిగిన సమావేశంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గతంలో సహారా ఎస్టేట్స్, వీరన్నగుట్ట ప్రాంతంలో కొన్ని రోజుల క్రితం కొంతమందిని కుక్కలు కరిచిన నేపథ్యంలో దానికి సంబంధించిన వెటర్నటి అధికారులను అప్పటి సమావేశానికి పిలిచి మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో వెటర్నరీ అధికారులను ఉద్దేశించి, ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాబోయే పదిహేను రోజుల్లో సహారా ఎస్టేట్, వీరన్నగుట్ట పరిసర ప్రాంతాల్లో రోడ్డు మీద తిరిగే వీధి కుక్కలను పట్టుకొని పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయాలని ఆదేశించారు.అలాగే జంతు ప్రేమికులకు కూడా ఒక విజ్ఞప్తి చేశారు. ఇంట్లో మిగిలిన తినుబండారాలు,అన్నం తదితర వస్తువులు తమ,తమ కాలనీల నందు ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ఒక నిర్దిష్టమైన స్థలం ఎంపిక చేసుకొవాలని అన్నారు.లేదా చెత్త బండి వారికి వేయాలని కోరారు.ప్రస్తుతం ఫతుళ్ళగూడ జంతు కేంద్రంలో దాదాపు



650 కుక్కలకు ప్రతిరోజు ఆహారం పెడుతూ సంరక్షణ చేస్తున్నారని,అలాగే ఆపరేషన్ చేసిన కుక్కలను దూర ప్రాంతపు అడవుల్లో వదలాలని అధికారులను కోరారు.అనంతరం వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జంతు సంరక్షణ చట్టం ప్రకారం ఎక్కడ కుక్కలను పట్టుకుంటామో మళ్ళీ తిరిగి ఆపరేషన్ చేసి అక్కడే వదలాలని చట్టం ఉందని అన్నారు.దూర ప్రాంతాల్లో వదిలే హక్కు లేదని అన్నారు.అలాగే వెటర్నరీ సిబ్బందిని పెంచి కుక్కలను పట్టుకొని వాటికి రేబిస్ రాకుండా ఇంజెక్షన్ చేస్తామని తెలిపారు.అలాగే రాబోయే రోజుల్లో కుక్కకాటు బారిన ఏ ఒక్కరూ పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.దానికి కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కొప్పుల విఠల్ రెడ్డి, శ్రీధర్ గౌడ్,సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి,కోసనం ధనలక్ష్మి,జక్కిడి రఘువీర్ రెడ్డి, రుద్ర యాదగిరి, విజయ్ భాస్కర్ రెడ్డి,చంద్రారెడ్డి, అనిల్ కుమార్,కెకెఎల్ గౌడ్, వెంకన్న, పారంద నర్సింగ్, సురేష్ కాలనీవాసులు జానీ, ప్రభాకర్, చుట్టుపక్కల కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం సరూర్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంక్రాంతి పండుగకు ఊరు వెళ్లే ప్రజలకు సరూర్నగర్ సిఐ వి.సైదిరెడ్డి దోపిడీ దొంగతనాల నివారణకు ప్రజలు తీసుకోవలసిన ముఖ్యమైన జాగ్రత్తలు తెలియజేస్తూ ఆటోలో ప్రతి కాలనీకి తిరుగుతూ, ప్రజలకు అవగాహన కల్పించేటువంటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి సరూర్నగర్ పోలీస్ స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ గంగాధర్ రెడ్డి, డిఎస్ఐ శ్రవణ్ కుమార్ క్రైం పోలీసులు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్బీనగర్, జనవరి 13 (భారత శక్తి):

# జర్నలిస్టుకు కార్పొరేటర్ గా అవకాశం ఇవ్వాలి

: రాంపల్లి సత్యం గౌడ్ డిమాండ్

* ప్రతి సమస్యని మొదటగా గుర్తించేది జర్నలిస్టులే..తీర్చేది జర్నలిస్టులే..
* జర్నలిస్టుల సూచనలతోనే అధికారులు, ప్రజాప్రతినిధులు విధులు నిర్వహిస్తున్నారు

హైదరాబాద్, జనవరి 13 (భారత శక్తి): రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈసారి జర్నలిస్టులకు అన్ని నియోజకవర్గాల్లో ఒక డివిజన్ కు కార్పొరేటర్ గా సముచిత అవకాశాలు కల్పించాలని భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యంగౌడ్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియాకు తగిన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో, అభివృద్ధి చేయడంలో ఒక జర్నలిస్టుకు తెలిసినట్టు మరి ఎవరికి తెలియదని,



ప్రాంతీయ సమస్యలను ప్రభుత్వాల ముందుకు తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి వారిని రాజకీయంగా ప్రోత్సహించడం ద్వారా ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని సత్యంగౌడ్ పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ నియోజకవర్గాల్లో ప్రజలతో నిత్యం మమేకమై ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించగల సామర్థ్యం కలిగి ఉన్నారని,యూనిఫామ్ లేకుండా, జీతాలు లేకున్నా నిస్వార్థంగా ప్రజాసేవ చేసే జర్నలిస్టులకు రాజకీయ అవకాశాలు కల్పిస్తే ప్రజలకు మరిన్ని సేవలందించగలరని,ఇప్పటి వరకు కొన్ని నియోజకవర్గాలకే పరిమితమైన అవకాశాలు ఈసారి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జర్నలిస్టులకు అవకాశం ఇవ్వాలని రాజకీయ పార్టీలు ఆ దిశగా ఆలోచించాలని, దీనివల్ల రాజకీయాల్లో అభివృద్ధి, పారదర్శకత పెరుగుతాయని జర్నలిస్ట్ సంఘాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయని సత్యంగౌడ్ అన్నారు.ఈ అంశంపై రాజకీయ పార్టీల అధిష్టానాలు ఎలా స్పందిస్తాయో,జర్నలిస్టులకు వాస్తవంగా ఎలాంటి అవకాశాలు కల్పిస్తారో వేచి చూడాల్సి ఉంది. అయితే ఈ డిమాండ్ మాత్రం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంటుందనే చెప్పాలి.



జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశాలతో సరూర్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ బోనగిరి శ్రీనివాస్ మార్గ దర్శకత్వంలో చిత్రా లేఅవుట్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో మాస్ ఎలక్ట్రానిక్ వేస్ట్ కలెక్షన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసుల నుండి అనూహ్య స్పందన లభించింది.ఈ కార్యక్రమాన్ని సందర్శించిన శానిటేషన్ డిఈ చందన, ఎస్ఎస్ బుచ్చయ్య, కాలనీ అధ్యక్షులు పెండ్యాల నగేష్, గౌరవ అధ్యక్షులు రేగట్టే సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కిషోర్ రెడ్డి, శరత్, శ్రీకాంత్ రెడ్డి, మల్లికార్జున్, రామకృష్ణా రెడ్డి ఎస్ఎఫ్ఏ కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్, జనవరి 13 (భారత శక్తి ):

# 15 న బహుజనుల ఆత్మ గౌరవ భారీ బహిరంగ సభ

* బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్

ఎల్బీనగర్, జనవరి 13 (భారత శక్తి): అణగారిన వర్గాలకు రాజ్యాధికారం సామాజిక న్యాయం బీఎస్పీ పార్టీతోనే సాధ్యమవుతుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ అన్నారు. మంగళవారం ఎల్బీనగర్ లోని బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల మతాలకతీతంగా రాష్ట్రంలో బీఎస్పీ పార్టీని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాల దిక్సూచి కుమారి మాయావతి 70 వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 15న తెలంగాణ రాష్ట్రంలో బహుజనుల ఆత్మగౌరవ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. షాద్ నగర్ వేదికగా 15న జరిగే బహిరంగ సభ తెలంగాణ ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా జన సమీకరణ చేస్తున్నట్లు



పేర్కొన్నారు. భారీ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి పల్లాటి రాములు, బండారు రవి కుమార్ ముదిరాజ్, జిల్లా జనరల్ సెక్రటరీ నితిన్ కిషోర్, కార్యదర్శి గ్యార మల్లేష్, మహిళ విభాగం కన్వీనర్ కంబాలపల్లి శాంత, సోషల్ మీడియా కన్వీనర్ యంజాల ప్రహ్లాద్, ఎల్బీనగర్ ఇంచార్జ్ లు మంత్రి జగన్, సాయిరాం కృష్ణ ముదిరాజ్, అధ్యక్షులు వి. సంపత్, సెక్రటరీ కుమార్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ లు కృష్ణ ప్రసాద్, మహేందర్, అధ్యక్షులు గుండె శ్రీనివాస్, బివిఎఫ్ కన్వీనర్ అజయ్ కుమార్, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కేతావత్ బహుగుణ నాయక్, అధ్యక్షులు లట్వి రాజు, ప్రధాన కార్యదర్శి సురేందర్, చిత్రం కృష్ణ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీరో బిల్ లబ్ధిదారులకు ప్రభుత్వ అభినందన పత్రాలు పంపిణీ

జిన్నారం, భారత శక్తి ప్రతినిధి, జనవరి 13 : తెలంగాణ ప్రభుత్వం గృహ జ్యోతి పథకం లబ్ధిదారులను అభినందిస్తూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపింది. ఈ మేరకు మున్సిపల్ కేంద్రంలో మంగళవారం విద్యుత్ శాఖ అధి కారులు సిబ్బంది జీరో బిల్ లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా ప్రశంసా పత్రాలను అందించారు. జిన్నారంలో 492 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ప్రశంసించిన పత్రాలను అందజేశారు. ప్రభుత్వం తరపున సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ లైవ్ ఇన్స్పెక్టర్ అబ్దుల్ రఫీక్, లైన్మెన్ ప్రశాంత్, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# నిరసనలు కొనసాగించండి... ఇరాన్ లో ఆందోళనకారులకు ట్రంప్ పిలుపు

అమెరికా, జనవరి 13: ఇరాన్‌లో గత కొన్నేళ్లుగా ఎన్నడూ లేనంత తీవ్రస్థాయిలో జరుగుతున్న ప్రభుత్వ వ్యతిరేక నిరసనలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన మద్దతు ప్రకటించారు. ఆందోళనలు కొనసాగించాలని, ప్రభుత్వ సంస్థలను స్వాధీనం చేసుకోవాలని ఇరాన్ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. "త్వరలోనే మీకు సహాయం అందుతుంది" అంటూ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో పోస్ట్ చేసి సంచలనం సృష్టించారు. దేశంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం, ద్రవ్యోల్బణం కారణంగా మొదలైన ఈ నిరసనలు, ప్రస్తుతం అక్కడి మతపరమైన పాలనకు పెద్ద సవాలుగా మారాయి. ఈ నేపథ్యంలో, ఆందోళనల్లో సుమారు 2,000 మంది మరణించారని ఓ ఇరాన్ ఉన్నతాధికారి మంగళవారం రాయిటర్స్‌తో మాట్లాడుతూ తొలిసారి అధికారికంగా అంగీకరించారు. ఈ మరణాలకు 'ఉగ్రవాదులే' కారణమని, మృతుల్లో భద్రతా సిబ్బంది కూడా ఉన్నారని ఆయన ఆరోపించారు. కాగా, నిరసనకారులపై ఇరాన్ ప్రభుత్వ అణచివేతను నిరసిస్తూ, ఆ దేశ అధికారులతో తలపెట్టిన అన్ని సమావేశాలను రద్దు చేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. నిరసనకారులపై హత్యలు ఆగే వరకు ఇరాన్ ప్రభుత్వంతో చర్చలు జరపబోనని స్పష్టం చేశారు. అంతేకాకుండా, ఇరాన్‌తో వ్యాపారం చేసే ఏ దేశంపై అయినా 25 శాతం దిగుమతి సుంకాలు విధిస్తామని సోమవారం హెచ్చరించారు. ఇరాన్ నుంచి చైనా, భారత్, టర్కీ, యూఏఈ వంటి దేశాలు ఆయిల్ దిగుమతి చేసుకుంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది.

**అమెరికాపై రష్యా ఆగ్రహం**

అమెరికా చర్యలను రష్యా తీవ్రంగా ఖండించింది. ఇది ఇరాన్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమేనని విమర్శించింది. ఇరాన్‌పై సైనిక దాడులు మధ్యప్రాచ్యానికి, ప్రపంచ భద్రతకు పెను విపత్తు అని రష్యా విదేశాంగ శాఖ హెచ్చరించింది. చైనా కూడా ట్రంప్ నిర్ణయాన్ని వ్యతిరేకించింది. మరోవైపు ఇరాన్‌లో ఇంటర్నెట్ షట్‌డౌన్, భారీ అరెస్టులు కొనసాగుతుండగా.. 'లాక్డ్ అండ్ లోడెడ్ (ఆయుధాలన్నీ సిద్ధం)' అంటూ సైనిక చర్యకు సిద్ధంగా ఉన్నట్లు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలను మరింత పెంచుతున్నాయి.

## సార్లంకపల్లె అగ్నిప్రమాదం : బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా

కాకినాడ, జనవరి 13 (భారత శక్తి): కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం సార్లంకపల్లె గ్రామంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో 26 గిరిజన గుడిసెలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ప్రమాదం కారణంగా 33 కుటుంబాలు నిలువ నీడ కోల్పోయి నిరాశ్రయులయ్యాయి. అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ఈ కుటుంబాలు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలాయి. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. అధికారులతో మాట్లాడి బాధితులకు అన్ని విధాలుగా అండగా నిలవాలని ఆదేశించారు. తక్షణ సహాయంగా ప్రతి బాధిత కుటుంబానికి రూ.25,000 నగదు అందించాలని, ఇల్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ పక్కా గృహం మంజూరు చేయాలని స్పష్టం చేశారు. బాధితులకు తాత్కాలిక వసతి, ఆహారం అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. సీఎం ఆదేశాల మేరకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, కాకినాడ ఎంపీ తంగళ్ల ఉదయ్ శ్రీనివాస్, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జి రెడ్డి గ్రామాన్ని సందర్శించారు. బాధితులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వ సాయంపై భరోసా ఇచ్చారు. తహసీల్దార్ ఎస్‌వీ నరేశ్ మాట్లాడుతూ, 33 కుటుంబాలకు రూ.25 వేల చొప్పున నగదు పంపిణీ చేసినట్లు తెలిపారు. బాధితులందరికీ పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం వారికి ఆహారం, ఇతర నిత్యావసరాలు అందించే పనులు కొనసాగుతున్నాయని వివరించారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ జరుపుతున్నారు.

## ఇరాన్ లో భగ్గుమన్న ప్రజాగ్రహం... నిరసనల్లో 2 వేల మంది మృతి

ఇరాన్, జనవరి 13 : ఇరాన్‌లో గత రెండు వారాలుగా కొనసాగుతున్న ఆందోళనలు తీవ్ర రూపం దాల్చాయి. ఈ నిరసనల్లో భద్రతా సిబ్బందితో సహా దాదాపు 2,000 మంది మరణించినట్లు ఇరాన్‌కు చెందిన ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. ఈ విషయాన్ని ఆయన రాయిటర్స్ వార్తా సంస్థకు తెలిపారు. ఇరాన్ ప్రభుత్వం ఇంత పెద్ద సంఖ్యలో మరణాలను అంగీకరించడం ఇదే మొదటిసారి. దేశంలో నెలకొన్న తీవ్ర ఆర్థిక సంక్షోభం, అధిక ద్రవ్యోల్బణం, స్థానిక కరెన్సీ (రియాల్) విలువ పడిపోవడంతో ప్రజలు రోడ్లపైకి వచ్చారు. డిసెంబర్ 28, 2025న తెహ్రాన్‌లోని గ్రాండ్ బజార్‌లో మొదలైన ఈ నిరసనలు, అనతికాలంలోనే దేశంలోని 31 రాష్ట్రాలకు విస్తరించాయి. ఈ మరణాలకు ఉగ్రవాదులే కారణమని, వారే ప్రజలు, భద్రతా సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారని సదరు అధికారి ఆరోపించారు. అయితే, మృతుల్లో పౌరులు ఎంతమంది, భద్రతా సిబ్బంది ఎంతమంది ఉన్నారనే వివరాలు వెల్లడించలేదు. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అధికారంలోకి వచ్చిన మతపరమైన నాయకత్వానికి, గత మూడేళ్లలో ఇదే అతిపెద్ద అంతర్గత సవాలుగా మారింది. ఆర్థిక సమస్యలపై నిరసనలు చట్టబద్ధమే అని చెబుతూనే, ప్రభుత్వం కఠినమైన భద్రతా చర్యలు తీసుకుంటోంది. ఈ అల్లర్ల వెనుక అమెరికా, ఇజ్రాయెల్ హస్తం ఉందని ఇరాన్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడంతో సమాచార వ్యాప్తికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. భద్రతా బలగాలు, నిరసనకారుల మధ్య ఘర్షణలు, కాల్పుల ఘటనలకు సంబంధించిన వీడియోలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఇరాన్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

## చైనా, పాక్ మనకంటే ముందున్నాయి.... భారత్‌కు కూడా 'రాకెట్ ఫోర్స్' అవసరం: ఆర్మీ చీఫ్ జనరల్ ద్వివేది

ఢిల్లీ, జనవరి 13 (భారత శక్తి): ఆధునిక యుద్ధ తంత్రంలో భాగంగా, దేశ రక్షణ కోసం ప్రత్యేకంగా ఒక రాకెట్ ఫోర్స్ కమాండ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది స్పష్టం చేశారు. మారుతున్న భద్రతా పరిస్థితుల్లో ఇది వ్యూహాత్మకంగా చాలా కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్మీ డే సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రస్తుత యుద్ధ క్షేత్రంలో రాకెట్లు, మిసైళ్ల మధ్య వ్యత్యాసం తగ్గిపోయిందని, రెండూ నిర్ణయాత్మక ఫలితాలను ఇవ్వగలవని జనరల్ ద్వివేది పేర్కొన్నారు. మన పొరుగు దేశాలైన చైనా, పాకిస్థాన్‌లు ఇప్పటికే ప్రత్యేక రాకెట్ ఫోర్స్ లను ఏర్పాటు చేశాయని, వాటికి దీటుగా భారత్ కూడా అడుగులు వేయాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన నొక్కి చెప్పారు. ఈ దిశగా సైన్యం తన దీర్ఘ శ్రేణి దాడి సామర్థ్యాలను గణనీయంగా పెంచుకుంటోందని తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన పినాకా రాకెట్ వ్యవస్థను ఇప్పటికే 120 కిలోమీటర్ల శ్రేణితో విజయవంతంగా పరీక్షించామని, దాని సామర్థ్యాన్ని 150 కిలోమీటర్లకు పెంచేందుకు ఒప్పందాలు కూడా జరిగాయని జనరల్ ద్వివేది వివరించారు. భవిష్యత్తులో దీని శ్రేణిని 300 నుంచి 450 కిలోమీటర్లకు పెంచే లక్ష్యంతో పనిచేస్తున్నామని అన్నారు. పినాకా, ప్రళయ్, బ్రహ్మోస్ వంటి శక్తివంతమైన వ్యవస్థలను సమన్వయం చేస్తూ ఈ రాకెట్ ఫోర్స్ కమాండ్‌ను ఏర్పాటు చేయాలని ఆయన ప్రతిపాదించారు. ఇటీవల జరిగిన 'ఆపరేషన్ సిందూర్' గురించి మాట్లాడుతూ, పాకిస్థాన్ నుంచి వచ్చిన అణు బెదిరింపులు కేవలం రాజకీయ స్థాయిలోనే ఉన్నాయని, సైనిక స్థాయిలో (డీజీఎంవోల మధ్య) అలాంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు. ఆ ఆపరేషన్ సమయంలో భారత దళాలు కేవలం 88 గంటల్లోనే భూతల దాడులకు పూర్తిస్థాయిలో సిద్ధమయ్యాయని, పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించాయని గుర్తుచేశారు. ఈ ఆపరేషన్ తర్వాత, పాకిస్థాన్ కూడా ప్రత్యేక రాకెట్ ఫోర్స్ ఏర్పాటు దిశగా ఆలోచిస్తోందని నివేదికలు వస్తున్నాయని ఆయన తెలిపారు.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు... తుది ఓటర్ల జాబితా విడుదల చేసిన ఈసీ

హైదరాబాద్, జనవరి 13 (భారత శక్తి): తెలంగాణ రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో మొత్తం 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. వీరిలో 25,62,369 మంది పురుష ఓటర్లు, 26,80,014 మంది మహిళా ఓటర్లు, 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు ఉండగా, కొత్తగూడెంలో అత్యల్పంగా 1,34,774 మంది ఓటర్లు ఉన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉండగా, అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు ఉన్నారు. ఇదిలా ఉండగా రిజర్వేషన్లు ఖరారైన తర్వాత పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పురపాలక శాఖ నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

## మేడారం జాతరకు టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు...

ములుగు, జనవరి 13 (భారత శక్తి): మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు టీజీఎస్ఆర్టీసీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈసారి జాతరకు వివిధ ప్రాంతాల నుంచి 3,495 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. ఈ నెల 28 నుంచి 31 వరకు మేడారంలో జాతర జరగనుంది. అవసరమైతే మరిన్ని బస్సులు నడిపేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ ప్రత్యేక బస్సుల్లో సాధారణ ఛార్జీకి 50 శాతం అదనంగా వసూలు చేయాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. ప్రత్యేక పండుగలు, జాతరలు, ఇతర ఉత్సవాల సమయంలో నడిపే ప్రత్యేక బస్సుల్లో 50 శాతం వరకు ఛార్జీలు పెంచుకునేందుకు ఆర్టీసీకి అనుమతి ఉంది. గత జాతర సమయంలో ఆర్టీసీ 3,491 ప్రత్యేక బస్సులు నడిపినప్పటికీ, కీలక సమయాల్లో అవి సరిపోకపోవడంతో భక్తులు అసౌకర్యానికి గురయ్యారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి అలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటోంది. ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడపనుంది. ఈ బస్సుల్లో కూడా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం ఉంటుందని ఆర్టీసీ తెలిపింది. ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం అందుబాటులో ఉంటుందని టీజీఎస్ఆర్టీసీ ప్రకటించింది.

## సంక్రాంతికి ఒక్కటైన నేతలు... వైరల్ అవుతున్న నేతల ఏఐ వీడియో

హైదరాబాద్, జనవరి 13 (భారత శక్తి): రాజకీయాల్లో బద్ధ శత్రువులుగా ఉండే నేతలంతా ఒక్కచోట చేరి పండుగ చేసుకుంటే ఎలా ఉంటుంది? ఊహకే అందని ఈ దృశ్యాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కళ్లకు కట్టింది. తెలుగు రాష్ట్రాల్లోని ముఖ్య నేతలైన చంద్రబాబు, పవన్ కల్యాణ్, జగన్, రేవంత్ రెడ్డి, కేసీఆర్, కేటీఆర్ అంతా కలిసి సంక్రాంతి సంబరాలు జరుపుకుంటున్నట్లుగా సృష్టించిన ఒక ఏఐ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఈ వీడియో నెట్టింట సందడి చేస్తోంది. పచ్చని పొలాల మధ్య నేతలు నడుచుకుంటూ వెళ్లడం, భోగి మంటలు వేయడం, పొంగలి వండటం, ఆవులకు నైవేద్యం పెట్టడం, గాలిపటాలు ఎగరేయడం, ఒకరికొకరు స్వీట్లు పంచుకోవడం వంటి దృశ్యాలతో ఈ వీడియోను సహజంగా రూపొందించారు. ఈ క్రియేటివ్ వీడియో చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. వైసీపీ మద్దతుదారుడిగా పేర్కొంటున్న 'పాపాలకేపాప (శాండీపాప వైఎస్సార్సీపీ)' అనే 'ఎక్స్' యూజర్ ఈ వీడియోను పోస్ట్ చేశారు. "అందరూ బాగుండాలి... అందులో నేనుండాలి" అనే క్యాప్షన్‌తో షేర్ చేసిన ఈ వీడియోకు మంచి స్పందన లభిస్తోంది. వేలాది వ్యూస్‌తో పాటు, "నిజమైన పండుగ అంటే ఇదే", "ఏఐ సృష్టించిందే అయినా, నేతలంతా ఇలా కలిసి ఉండటం చూడటానికి చాలా అందంగా ఉంది" అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

## నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు...

నారావారిపల్లె, జనవరి 13 (భారత శక్తి): తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో సీఎం చంద్రబాబు, కుటుంబ సభ్యులతో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ముందుగా టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను తిలకించారు. అనంతరం స్థానికంగా వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులతో నిర్వహించిన క్రీడా పోటీలను వీక్షించారు. క్రీడా పోటీలు ఆద్యంతం ఆసక్తికరంగా సాగాయి. వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు సీఎం చంద్రబాబు, భువనేశ్వరి బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో భాగస్వాములైన ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందిని ఘనంగా సన్మానించారు. విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి గ్రూప్ ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో నారా బ్రహ్మణి, తేజస్విని, ఎంపీ శ్రీభరత్, నారా రోహిత్, నారా, నందమూరి కుటుంబ సభ్యులతో పాటు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో మంత్రి లోకేశ్ తనయుడు నారా దేవాన్ష్ కూడా వివిధ గ్రామీణ క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నాడు. తాత చంద్రబాబు చేతులమీదుగా ఓ ప్రైజు కూడా అందుకున్నాడు.










## తెలుగు ప్రజలకు భోగి శుభాకాంక్షలు తెలిపిన ఏపీ సీఎం చంద్రబాబు

* **భోగి మంటలు ప్రతి కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని ఆకాంక్ష**
* **ప్రజల ఆశయాల సాధనకు అండగా ఉంటానని హామీ**
* **అందరి జీవితాలు భోగభాగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నట్లు వెల్లడి**



అమరావతి, జనవరి 13 (భారత శక్తి): పు భోగి పండుగ (జనవరి 14) సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి ముగ్గులతో తెలుగు లోగిళ్లు కళకళలాడుతున్న వేళ, ప్రతి ఒక్కరూ ఈ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన మంగళవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. "దేదీప్యమానంగా వెలిగే భోగి మంటలు మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని మనసారా కోరుకుంటున్నాను. ప్రజల ఆశావహ దృక్పథంతో కూడిన ఆలోచనలు సాకారం కావాలి. అందుకు నేను మీకు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను" అని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితం భోగభాగ్యాలతో తులతూగాలని ఆకాంక్షిస్తూ, ప్రజలందరికీ మరోమారు భోగి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన తన సందేశంలో వివరించారు.

# నిర్లక్ష్యం నీడన ప్రయాణం..!



* అజాగ్రత్త డ్రైవింగ్ తోనే ప్రమాదాలు
* హెల్మెట్ తోనే ప్రాణాలకు రక్షణ
* రోడ్డు భద్రత అందరి బాధ్యత
* ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలి...

మణుగూరు, జనవరి 13 (భారతశక్తి): నిర్లక్ష్యంగా వాహనాలు నడపడంతో రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా ద్విచక్ర వాహనదారులే ప్రాణాలు కోల్పోతున్నారు. హెల్మెట్ ధరించక పోవడం ద్వారా, నిర్లక్ష్యంగా వాహనాన్ని నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో చాలా మంది వాహన చోదకులు మృత్యువాత పడుతున్నారు. అదే హెల్మెట్ ధరించి వాహనము నడిపి నట్లయితే ప్రమాదాలు జరిగినప్పటికీ మృత్యువు నుంచి తప్పించుకోవచ్చు. హెల్మెట్ ధరిస్తే ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చు నన్న చిన్నవిషయాన్ని విస్మరించి అనేకమంది వాహన చోదకులు అజాగ్రత్తతో ప్రయాణిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలలో మరణాల సంఖ్య పెరగడానికి వాహన చోదకులు హెల్మెట్ ధరించక పోవడమే కారణాలుగా నిలుస్తున్నాయి. ద్విచక్ర వాహనాన్ని నడిపే వాహన చోదకులు ముందుగా హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత తెలుసు కోవలసిన ఆవశ్యకత ఎంతో ఉంది. హెల్మెంట్ ధరించాలంటే అనేక మంది వాహన చోదకులు ఇబ్బందిగా ఫీలవుతుంటారు. కానీ ఎంత విపత్కర పరిస్థితులు వచ్చినప్పటికీ వాహనం నడిపేటప్పుడు మాత్రము హెల్మెట్ ధరించడం మంచిదన్న విషయం గుర్తుంచు కోవాలి.

*** రోడ్డు భద్రత మనందరి బాధ్యత***

హెల్మెట్ మీతోడుంటే ప్రమాదాలు జరిగినప్పటికీ స్వల్ప గాయాలతో బయటపడవచ్చు. హెల్మెట్ పెట్టుకోక పోవడంతో ప్రమాదాలకు గురై ఆసుపత్రులకు వేలు, లక్షల రూపాయలను చెల్లిస్తుంటారు. పోలీస్ యంత్రాంగం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నారు. వాహన చట్టాలపై విద్యార్థులకు పోలీసులు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న ఫలితం లేకపోతుంది. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసే యువతకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తున్న మార్పు రావడం లేదు. ట్రాఫిక్ పోలీసులు హెల్మెంట్ ప్రాముఖ్యత తెలియజేస్తూ వాహన చోదకులకు అవగాహన సదస్సులు, ఫ్లెక్సీలు, ద్వారా చైతన్యవంతులను చేస్తున్నారు.

*** పోలీస్ వారి సూచనలు పాటించాలి.***

కారు నడుపుతున్న డ్రైవర్లు కూడా నిర్లక్ష్యంగా అతివేగంగా వాహనము నడపడం వలన అదుపు తప్పి ప్రమాదాలకు గురువుతున్నారు. ముఖ్యంగా కారులో ఉన్న అందరూ సీట్ బెల్ట్ పెట్టుకోవాలి. దానివల్ల రక్షణ కవచంగా ఉంటుంది. జాతీయ రహదారిపై ప్రయాణించేటప్పుడు అతిస్పీడు కాకుండా నిబంధనలు మేరకు డ్రైవింగ్ చేయాలి. అలాగే వాహనము నడుపుతున్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రింక్ చేయకూడదు. పోలీసులు సూచనలు సలహాలు తప్పకపాటించాలి. అతివేగం ప్రమాదకరమని గుర్తించాలి. వాహనచోదకులు నిర్లక్ష్యం వీడితే రోడ్డు ప్రమాదాలు మరి జరగవు. వాహన చోదకులారా తస్మాత్ జాగ్రత్త.

*** రోడ్డు భద్రతపై అవగాహన..***

మండల పరిధిలోని పగిడేరు గ్రామంలో గ్రామ పెద్దలు, సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులతో సిఐ నాగబాబు రోడ్డు భద్రతపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో రోడ్డు భద్రత మసోత్సవాలల్లో భాగంగా సిఐ నాగబాబు, ఎస్సై నగేష్ రోడ్డు ప్రమాదంలో ప్రాణ నష్టంలను తగ్గించాలనే లక్ష్యంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నాగబాబు మాట్లాడుతూ రోడ్డు భద్రతా వారో త్సవాలను ఏటా నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పి స్తున్నామన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు, హెల్మెట్ తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను వెంట తీసుకె ళ్లాలని చెప్పారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని చెప్పారు. డ్రైవర్ల నిర్లక్ష్యంతో ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.











# సంక్రాంతి నూతన క్రాంతి కావాలి

*** (సంక్రాంత్రి సందర్భంగా రాసిన కవిత)**

ఇంటి ముంగిట వెలిసే ముగ్గులు
గడపకు కట్టే పచ్చని తోరణాలు
సంక్రాంతి తెచ్చిన సరికొత్త కళ

హరిదాసుల కీర్తనలు
గంగిరెద్దుల ఆటల కోలాటం
పచ్చని నేల పండిన భాగ్యం
రైతుల గుండెల్లో నిండిన
సంతోషం

రంగుల గాలిపటాలు నింగిన
ఎగిరే పిల్లల కేరింతలతో సందడి
పెరిగే పిండివంటలు వాసన
చుట్టాల పలకరింపు మమతల
మాటల మాధుర్యాల హేళ

భోగి మంటలు కనుమ నాటి
పశువుల సంక్రాంతి వచ్చే
సాంప్రదాయాల సంక్రాంతి వచ్చే
మకర సంక్రాంతి వచ్చే
మమతల మూటలు తెచ్చే

సంక్రాంతి మన జీవితంలో
నూతన క్రాంతి తేవాలి
సంక్రాంతి సామాజిక సమరసత
ఐక్యతకు సంకేతమై విభేదాలు
మరచి అందరం ఒకటే అనే
భావన కలగాలి

సంకల్ప శక్తితో ఆశయాల
సాధనకై శక్తి యుక్తులను
సంతరించుకొని స్వయం
స్వమృద్ధి స్వావలంబణతో
సుస్థిరాభివృద్ధే ధ్యేయంగా
అప్రమత్తతే ఆయుధంగా
అవినీతి అక్రమాల కట్టడికై
కదులుదాం
వికసిత్ భారత్ లక్ష్యసాధనకై
భారత్ ను విశ్వగురువు
స్థాయికి చేర్చుద్దాం

నేరమయ రాజకీయాలను
అడ్డుకొని కల్మశాలు లేని
హింసా రహిత కుటుంబ
వ్యవస్థ పునర్జీవనానికి
వాతావరణాన్ని సృష్టిద్దాం
నవ సమాజ నిర్మాణానికై
సాగుదాం మహిళా యువత
సాధికారితకై పాటుపడుదాం

పర్యావరణ స్పృహను పెంచే
పండుగ ప్రకృతిని పూజించే
పండుగ పర్యావరణ రక్షణతో
కల్తీ కాలుష్యాన్ని కట్టడికై
కదులుదాం పచ్చదనం
పరిశుభ్రతే మంత్రంగా జీవిద్ధాం
జీవావరణాన్ని రక్షిద్దాం

దాతృత్వానికి సహాయానికి
సంకేతం సంక్రాంతి
వృతుల వారికి దానధర్మాలు
సంపన్నులు తమ సంపదలో
కొంత పేదలకు పంచి
సామాజిక సమానత్వానికి
పునాది వేసే పండుగ

మానవీయతను చాటుదాం
ఆర్థత ఆత్మీయత అనుబంధాలు
అవగాహన అనురాగాలు
అభివృద్ధికర ఆలోచనలు
మనబాట కావాలి

మమత మానవీయత
సంతోషం మన తోడై
సంతృప్తి మన నీడ కావాలి

ఆనందం ఆరోగ్యం మన
హద్దు కావాలి
ఉల్లాసమే ఉనికిగ
హుషారే భూషణంగ
ఉత్సాహమే శ్వాసగ
ఉరుకుల పరుగుల
జీవితం వద్దు
ప్రశాంతత ప్రగతియే ముద్దు

జైజవాన్ అనేది నినాదానికె
పరిమితం కాకుండాప్రగతి
శీల విధానాలతో రైతును
ఆదుకోవాలి
రైతును రాజును చేయాలి
వ్యవసాయ ఉత్పత్తులను
ప్రోత్సహించాలి రైతుల
జీవితాల్లో వెలుగులు నింపాలి

మూగజీవుల సంరక్షణ
సంస్కృతిని కాపాడడం
డిజిటల్ యుగంలో టీవీ
స్మార్ట్ ఫోన్లకు దూరంగా
ప్రకృతికి దగ్గరగా జీవిద్ధాం

జానపద కళలు సంస్కృతి
పిండి వంటలు గొప్పతనాన్ని
ప్రపంచానికి చాటుదాం
భావితరాలకు పండుగల
వారసత్వాన్ని అందిద్దాం

కృతజ్ఞత కరుణను
పంచుకోవడంతో పాటు
సామాజిక విలువలు
పాటించినపుడే నిజమైన
పండుగ

సహనం సంఘీభావం
సౌభ్రాతృత్వమే మన
హద్దు కావాలి
భారతీయ సంస్కృతి రక్షణే
ధ్యేయంగా ముందుకు
సాగుదాం

**నేదునూరి కనకయ్య**
**రాష్ట్ర అధ్యక్షులు**
**తెలంగాణ ఎకనమిక్ ఫోరమ్**
**ఫ్రీలాన్స్ రచయిత**
**కరీంనగర్**
**9440245771**

# వై ఎస్ ఆర్ కడప జిల్లా లో ప్రణాళిక బద్ధంగా జనగణమన 2027 నిర్వహణ కు చర్యలు

*** జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

వై.ఎస్.ఆర్. కడప, జనవరి 13(భారత శక్తి): జనగణమన-2027కు సంబంధించిన ఏర్పాట్లు మరింత సమర్థవంతంగా చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించు కున్నదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (జి పి ఎం &ఎ ఆర్) (FAC)ఎస్. ఎస్.రావత్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర రాజధాని నుండి భారత జనగణన- 2027 నిర్వహణకు ముందుగా సరిహద్దుల ధృవీకరణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (జి పి ఎం &ఎ ఆర్),డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ మరియు సిటిజన్ రిజిస్ట్రేషన్ నివాస్ తో కలసి అన్నిజిల్లాల కలెక్టర్లు లతో,జిల్లా రెవెన్యూ అధికారులు మరియు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో



కాన్ఫరెన్స్ నకు వై ఎస్ ఆర్ కడప జిల్లా కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (జి పి ఎం &ఎ ఆర్) మాట్లాడుతూ జనగణమన-2027కు సంబంధించిన ఏర్పాట్లు మరింత సమర్థవంతంగా చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగానిర్ణయించుకున్నదనన్నారు. జిల్లాలు మండలాలు, రెవెన్యూ గ్రామాలు మరియు చట్టబద్ధ పట్టణాల సరిహద్దుల ధృవీకరణ ప్రక్రియ సంబంధిత అంశాలపై దిశా నిర్దేశం చేశారు జనగణమన 2027 కు అవసరమైన ప్రభుత్వ ఉత్తర్వులు, నోటిఫికేషన్లు, రికార్డులు మరియు మ్యాపులు సిద్ధంగా ఉంచాలని సూచించారు వై ఎస్ ఆర్ కడప జిల్లా లో ప్రణాళిక బద్ధంగా జనగణమన 2027 నిర్వహణ కు అన్ని చర్యలు చేపడతామని,సమర్థ వంతంగా పారదర్శక సర్వే నిర్వహణకు ప్రణాళికతో ముందుకు వెళ్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వివరించారు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ గారితో పాటు కడప కమిషనర్ మనోజ్ రెడ్డి,సి పి ఓ హిదయతుల్లా,డి ఈ ఓ శంషుద్దీన్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నెక్స్ట్ జనరేషన్ పోస్ట్ ఆఫీస్ ను ఆవిష్కరించిన తపాలా శాఖ




సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, జనవరి 12: జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఐఐటీ హైదరాబాద్లో సాంకేతికంగా అభివృద్ధి చెందిన నెక్స్ట్ జనరేషన్ (NGen) పోస్ట్ ఆఫీస్ను భారత తపాలా శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తపాలా శాఖ అధికారులు మాట్లాడుతూ... భారత తపాలా శాఖ తెలంగాణ సర్కిల్, ఐఐటీ హైదరాబాద్లో పూర్తిగా పునరుద్ధరించిన నెక్స్ట్ జనరేషన్ సబ్ పోస్ట్ ఆఫీస్ న్ను ప్రారంభించి, విద్యార్థి కేంద్రిత, సాంకేతికంగా ఆధునిక సేవా కేంద్రంగా మార్చడం జరిగిందన్నారు. డిజిపిన్ ఆధారిత డిజిటల్ అడ్రెస్సింగ్ మరియు స్మార్ట్ సేవల ద్వారా క్యాంపస్ పోస్ట్ ఆఫీసన్ను భవిష్యతు సిద్ధమైన తపాలా నవీనతకు ఆదర్శంగా నిలిపిందన్నారు. డిజిటల్ చెల్లింపులు, ఉచిత వైఫై, స్మార్ట్ కౌంటర్లు, ఐఐటీ విద్యార్థులు రూపకల్పన చేసిన సృజనాత్మక అంతర్గత అలంకరణలతో యువతకు అనుకూలమైన సౌకర్యాలు క్యాంపస్ తపాలా అనుభవాన్ని పునర్నిర్వచిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్మాస్టర్ జనరల్ డా. వీణా కుమారి డెర్మల్ మాట్లాడుతూ, "భారత తపాలా శాఖ నేటి యువత ఆశయాలకు అనుగుణంగా పోస్ట్ ఆఫీస్లను సజీవమైన, సాంకేతికంగా అభివృద్ధి చెందిన ప్రదేశాలుగా పునర్నిర్మిస్తోంది. ఐఐటీ హైదరాబాద్ మా సహకారం విద్యావేత్తలు మరియు ప్రజాసేవ సంస్థలు కలిసి అర్థవంతమైన నవీనతను ఎలా అందించగలవో చూపిస్తోంది. డిజిపిన్ ఇందుకు ఉత్తమ ఉదాహరణ. ఇది డిజిటల్ అడ్రెస్సింగ్ మరియు జియోస్పేషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా చివరి మైలు సేవల పంపిణీని పూర్తిగా మార్చగలదు," అని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ బి ఎస్ మూర్తి, పోస్ట్మాస్టర్ జనరల్ విజయలక్ష్మి ప్రొఫెసర్లు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.